తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

మంగళవారం 29 సెప్టెంబర్ 2026 | పేజీలు : 8

Follow :

## పెసల కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

○వైరా మార్కెట్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి

○రైతులను దళారుల దోపిడీ నుంచి కాపాడాలి



**వైరా జనంసాక్షి :** సెప్టెంబర్ 28న సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వాణిలో వినతి మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పెసల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి రైతుల నుంచి కనీస మద్దతు ధరకు పెసలను కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు? సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పెసల సాగు చేసిన రైతులు ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట చేతికి వచ్చిన సమయంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. దీంతో దళారులు రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని తక్కువ ధరలకు పెసలను కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. 2026-27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు పెసలు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 8,780గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అయితే కేవలం కనీస మద్దతు ధర ప్రకటించడం వల్ల మాత్రమే రైతులకు ప్రయోజనం ఉండదని, స్థానికంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి పంటను కొనుగోలు చేయాలని కోరారు? రైతు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోతే వ్యవసాయం మరింత సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉందని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగునీరు, యంత్రాల ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో పంటకు సరైన ధర లభించకపోతే రైతు పెట్టుబడి కూడా తిరిగి పొందలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతులు దళారుల చేతుల్లో నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా పెసల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు? ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, నాయకులు హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ మహాధర్నా



**సూర్యాపేట (జనంసాక్షి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలకు పాల్పడ్డారంటూ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆయనను తక్షణమే పదవి నుంచి తొలగించి, అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే మందుల సామేల్, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు కొత్త బస్ స్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కొత్త బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. వార్తా లోపలి పేజీలో

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు చేయాలి

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు 90: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వార్తా లోపలి పేజీలో

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్ ప్రారంభం

అర్హులైన పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలి : వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట (జనంసాక్షి):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు, ఇప్పటికే నమోదైన ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు హెల్ప్‌డెస్క్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన వార్తా లోపలి పేజీలో

## ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి ):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కొత్తఎర్రబోయినపల్లి-లింగాల రహదారిని

## డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి



**కల్లూరు సెప్టెంబర్ 27(జనంసాక్షి)** కల్లూరు మండల పరిధి కొత్తఎర్రబోయినపల్లి-లింగాల గ్రామాల మధ్య ప్రధాన రహదారి ప్రస్తుతం గుంతలమయంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో నిత్యం కార్లు, బైకులు, ఆటోలు, ఇతర వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సు సర్వీసు కూడా నడుస్తుండటంతో రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వయా ఎర్రబోయిన పల్లి మీదుగా వచ్చే వాహనాలు కొత్త ఎర్రబోయినపల్లి మీదుగా లింగాల గ్రామ శివారున ఉన్న ఎగ్జిట్ నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవేకు చేరుకుని ఖమ్మం వైపు ప్రయాణిస్తున్నాయి. దీంతో ఈ రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ఆర్టీసీ బస్సులు, ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వెళ్లే సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. పెరుగుతున్న ట్రాఫిక్, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కొత్త ఎర్రబోయినపల్లి నుంచి లింగాల వరకు రహదారిని డబుల్ రోడ్డుగా విస్తరించి ఆధునికీకరించాల్సిన అవసరం ఉంది. ముందుగా రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి, నాణ్యమైన మరమ్మతులు చేపట్టి, భవిష్యత్ రాకపోకలను దృష్టిలో ఉంచుకుని మిగతా 2లో



# మాదకద్రవ్యాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

## నషాముక్తి, ఆరోగ్య పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన - ప్రతిజ్ఞ, మానవహారం

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 28( జనంసాక్షి)**
మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పిండిప్రోలు ప్రిన్సిపాల్ ఎస్. రామకృష్ణ విద్యార్థులకు సూచించారు.కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన నషాముక్తి?ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో తిరుమలాయపాలెం పబ్లిక్ హెల్త్ సెంటర్ మండల హెల్త్ సూపర్వైజర్ పి. ప్రేమలత, ఎం ఎల్ హెచ్ పి సంధ్యారాణి, ఏఎన్ఎం ఎస్. సరోజ, ధనమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వల్ల విద్యార్థులు ఆరోగ్యం, చదువు, ప్రతిభతో పాటు తమ బంగారు భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల ప్రభావానికి సంబంధించిన గణాంకాలను ప్రస్తావిస్తూ యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆరోగ్య శాఖ సిబ్బంది మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలతో పాటు ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, పోషకాహారం, వ్యాయామం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో విద్యార్థులతో "నషాముక్తి?వికసిత్ భారత్" ప్రతిజ్ఞ చేయించడంతో పాటు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి. నారాయణ రావు మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఔూ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**"మత్తుకు దూరం - ఆరోగ్యానికి దగ్గరం**
నషాముక్త యువతే - వికసిత్ భారత్‌కు బలమైన పునాది" అనే సందేశంతో కార్యక్రమం ముగిసింది.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు నోటిఫికేషన్ జారీ

## అర్హత కలిగిన వారందరూ ఓటు నమోదు చేసుకోండి

### తహసిల్దార్ లూథర్ విల్సన్



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి ఓటరు జాబితా తయారీకి ఎన్నికల అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. 2026 నవంబర్ 1ను అర్హత తేదీగా నిర్ణయిస్తూ, అర్హులైన పట్టభద్రులు ఓటరు జాబితాలో తమ పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని తిరుమలాయపాలెం తహసిల్దార్ లూథర్ విల్సన్ పేర్కొన్నారు.భారత పౌరుడై, సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గంలో సాధారణ నివాసిగా ఉండి, 2026 నవంబర్ 1 నాటికి కనీసం మూడేళ్లకు ముందు యూనివర్సిటీ నుంచి డిగ్రీ లేదా సమానమైన విద్యార్హత పొందిన వారు ఓటరుగా నమోదుకు అర్హులని అధికారులు తెలిపారు. ఇందుకోసం ఫారం-18ను 2026 నవంబర్ 6 (శుక్రవారం)లోపు సమర్పించాలి. దరఖాస్తులను సంబంధిత అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు/డిజిగ్నేటెడ్ అధికారుల వద్ద సమర్పించడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా దాఖలు చేసుకునే అవకాశం ఉంది.

ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాలో పేరు ఉన్న పట్టభద్రులు కూడా కొత్తగా నిర్ణీత ఫారంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తుతో డిగ్రీ/డిప్లొమా ధ్రువపత్రం ఒరిజినల్ లేదా నిబంధనల ప్రకారం ధృవీకరించిన ప్రతిని జత చేయాల్సి ఉంటుంది. సంబంధిత అధికారులు ఈ ప్రక్రియపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన పట్టభద్రులందరూ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

**ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం:** ceotelangana.nic.in

### రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో

# చండూరు విద్యార్థుల సత్తా

## పతకాల పంట పండించిన 17 మంది విద్యార్థులు





**చండూరు, సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
నల్గొండలోని శివాంజనేయ గార్డెన్‌లో నిర్వహించిన పదకొండవ తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో చండూరు పట్టణానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ పాఠశాలలకు చెందిన 17 మంది విద్యార్థులు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు సాధించి చండూరు ఖ్యాతిని రాష్ట్రస్థాయిలో చాటారు.చండూరులోని గీతా విద్యాలయం, గాంధీజీ పాఠశాల, సన్‌షైన్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కఠోర సాధన, క్రమశిక్షణతో పోటీలకు సిద్ధమైన విద్యార్థులు పలు విభాగాల్లో పతకాలు సాధించడం పట్ల ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులను కరాటేలో తీర్చిదిద్ది రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించేలా శిక్షణ అందించిన మాస్టర్లు కారింగు రవి, బోడ సాయిరాంలను విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా జె.కె. కరాటే సంఘం ప్రతినిధులు, మాస్టర్లు రాపోలు సుదర్శన్, అంతటి సోములు, కల్లూరి నగేష్, నాగార్జున, శ్రీధర్, ఐతరాజు రవి తదితరులు విజేతలైన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ అందించిన కారింగు రవి, బోడ సాయిరాం మాస్టర్లను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కొత్తఎర్రబోయినపల్లి-లింగాల రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలి

డబుల్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ కొత్త ఎర్రబోయినపల్లి?లింగాల రహదారిని త్వరితగతిన అభివృద్ధి చేయాలని, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ఘనంగా పగడాల నాగరాజు జన్మదిన వేడుకలు

ఖమ్మం, (జనంసాక్షి) :
భారత రాష్ట్ర సమితి (భారాస) మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు జన్మదిన వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ డివిజన్ భారాస నాయకుడు భూక్యా అశోక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నాగరాజు సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భూక్యా అశోక్ మాట్లాడుతూ.. నాగరాజు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. భగవంతుని ఆశీస్సులతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో 8వ డివిజన్ భారాస నాయకులు, కార్యకర్తలు, అశోక్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామకంఠం భూముల ఆక్రమణలపై

# తీవ్ర ఆరోపణలు.. ప్రజావాణిలో ఫిర్యాదు..

- రూ.13 లక్షలకు భూమి విక్రయం జరిగిందంటూ ప్రజావాణి( గ్రీవెన్స్)లో ఫిర్యాదు..
- ప్రస్తుత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాత్రపై విచారణ జరపాలని డిమాండ్..
- ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్‌కు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నేత కొత్తపల్లి శివప్రసాద్ ఫిర్యాదు..



**తిరుమలాయపాలెం,సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
మండలంలోని కాకరవాయి గ్రామంలో గ్రామకంఠం భూముల ఆక్రమణలు, విక్రయాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రభుత్వానికి చెందిన గ్రామకంఠం భూములను అక్రమంగా ఆక్రమించి, ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీకి చెందిన కొత్తపల్లి శివప్రసాద్ మండల ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్‌కు సోమవారం నిర్వహించిన ప్రజావాణి ( గ్రీవెన్స్ )కార్యక్రమంలో ఫిర్యాదు పత్రం అందజేశారు.ఫిర్యాదులో శివప్రసాద్ చేసిన ఆరోపణల ప్రకారం.. కాకరవాయి గ్రామానికి చెందిన బత్తుల ఏడుకొండలు, బండారు భద్రయ్యలు గ్రామకంఠం భూమిని ఆక్రమించుకుని, అదే గ్రామానికి చెందిన షేక్ సమీర్ అనే వ్యక్తికి సుమారు రూ.13 లక్షలకు విక్రయించారని ఆరోపించారు. ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన గ్రామకంఠం భూమిని ప్రైవేట్ వ్యక్తులు ఎలా విక్రయించగలిగారనే అంశంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాత్రపై ఆరోపణలు..**
ఈ వ్యవహారంలో ప్రస్తుత సర్పంచ్,(సర్పంచ్ గా ఎన్నుకోకముందు.) ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పాత్రపైనా అనుమానాలు ఉన్నాయని శివప్రసాద్ ఆరోపించారు. గ్రామకంఠం భూముల పరిరక్షణ బాధ్యత ఉన్నప్పటికీ ఆక్రమణలు, నిర్మాణాలు, విక్రయాలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.అయితే ప్రస్తుత సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిపై చేసిన ఈ ఆరోపణలు ఫిర్యాదుదారుడి వాదనలేనని, వాటిపై అధికారిక విచారణ ద్వారా వాస్తవాలు నిర్ధారించాల్సి ఉంది.

**ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదే**
గ్రామకంఠం భూములు పేదలు, ప్రజా అవసరాలకు ఉపయోగపడాల్సినవని, వాటిని వ్యక్తిగత ప్రయోజనాలకు వినియోగించేందుకు వీలు లేదని శివప్రసాద్ పేర్కొన్నారు. ఆక్రమణలకు పాల్పడినట్లు తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామంలో ఉన్న గ్రామకంఠం భూములపై పూర్తిస్థాయి సర్వే నిర్వహించి, రికార్డులను పరిశీలించి, ఆక్రమణలు నిజమని తేలితే వాటిని తొలగించాలని కోరారు. అలాగే సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాత్రపై కూడా విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించినా, అక్రమ ఆక్రమణలకు సహకరించినా బాధ్యులెవరైనా చర్యలు తప్పవని స్పష్టం చేయాలని శివప్రసాద్ అధికారులను కోరారు.

# రద్దు చేసిన హైదరాబాద్ బస్ సర్వీసులను పునరుద్ధరించాలి

- ○మహిళలకు కేటాయించిన ఉచిత బస్ సర్వీసులను కొనసాగించాలి
- ○బస్ స్టాండ్ అభివృద్ధికి ప్రకటించిన నిధుల జాడేది
- ○సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్
- ○బస్ స్టాండ్ ఎదుట సిపిఎం ధర్నా డిపో మేనేజర్ కి వినతి




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్28 (జనంసాక్షి):**
కొత్తగూడెం డిపో నుండి హైదరాబాద్ కు వెళ్లే ఎక్స్ప్రెస్ సూపర్ లగ్జరీ బస్సులను రద్దు చేశారని రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ డిమాండ్ చేశారు.రద్దు చేసిన బస్ సర్వీస్ లను పునరుద్ధరించాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏజీ రమేష్ మాట్లాడుతూ గత 20 రోజుల నుండి కొత్తగూడెం నుండి హైదరాబాదుకు వెళ్లాల్సిన నాలుగు సూపర్ లగ్జరీ బస్సులు రెండు ఎక్స్ప్రెస్ సర్వీసులను రద్దు చేశారని దీనివలన ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మణుగూరు భద్రాచలం నుండి వచ్చే బస్సులపై ఆధారపడి హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లేదంటే ఖమ్మం వెళ్లి ఖమ్మం నుండి హైదరాబాదుకి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ అసలు మహిళలు ఎక్కడానికి వీలు లేకుండా ఉచిత బస్ సర్వీస్ లను రద్దు చేసిందని విమర్శించారు. హైదరాబాద్ కి అవసరాల రీత్యా వెళ్లాలనుకునే పేద మధ్యతరగతి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చటగానే ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని చేసిందని ఆరోపించారు. ఎప్పుడో పురాతన కాలంలో నిర్మించిన బస్టాండ్ శిథిలావస్థకు చేరి పై పెచ్చులు ఊడి పడుతున్నాయని వర్షాకాలం వస్తే బస్టాండ్ ఆవరణమంతా చిత్తడి చిత్తడి అవుతుందని ఇదే విషయమై పలుమార్లు అధికారులను కలిసిన పైపై మరమ్మతులు చేసి వదిలేసారే తప్ప నూతన భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం అయిన తర్వాత ప్రయాణికుల రద్దీ పెరిగిందని ప్రయాణికుల సంఖ్య కనుగొనంగా బస్సు సర్వీసులను పెంచాల్సిన ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం నుండి వారికి ఆదాయం రావట్లేదని అందుకే బస్సు సర్వీసులు రద్దు చేశామని చెప్పడం ప్రజల సౌకర్యాన్ని సంక్షేమాన్ని గాలికి వదిలేయడమేనని విమర్శించారు. ఆదాయంతో నిమిత్తం లేకుండా కొత్తగూడెం నుండి హైదరాబాద్ బస్సు సర్వీస్ లను పునరుద్ధరించాలని మహిళలకు కేటాయించిన ఉచిత బస్ సర్వీస్ లను కొనసాగించాలని డిమాండ్ చేశారు.
బస్టాండ్ అభివృద్ధికి పద్నాలుగు కోట్లు కేటాయించామని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించారని ప్రకటించిన నిధులు ఎక్కడ



ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన నిధులు కాగితాల మీద కనబడుతున్నాయి తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బాధ్యత తీసుకొని నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

### డిపో మేనేజర్ కి వినతి

అనంతరం డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం మాట్లాడుతూ ఆదాయం లేక సర్వీసులు తీసేసామని చెప్పగా ప్రజల సౌకర్యం కంటే ఆదాయమే ముఖ్యమా అని సిపిఎం నాయకత్వం ప్రశ్నించింది.పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ లక్ష్మి నాయకులు కాళంగి హరికృష్ణ, లింగయ్య, జలాల్,బాలకృష్ణ, రాములు, రఘు, నసూర్, శారద తదితరులు పాల్గొన్నారు.



# అశ్వాపురంపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్28 (జనం సాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కరకగూడెం మండలం అశ్వాపురంపాడు గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సోమవారం నిర్వహించారు.ఆపరేషన్లో భాగంగా గ్రామంలోని ఇళ్లను తనిఖీ చేసి, అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలు మరియు నేరాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు ఆరా తీశారు. గ్రామంలో నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి గ్రామస్థులతో మాట్లాడుతూ, ఈ ఏడాది అశ్వాపురంపాడు గ్రామంలో మూడు నేర ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో నేరాలు పునరావృతం కాకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని గ్రామస్థులకు తెలిపారు.అనంతరం గ్రామంలోని చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. పోలీసు శాఖ కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా, ప్రజలతో మమేకమై వారి సంక్షేమానికి కూడా కృషి చేస్తుందని తెలిపారు. గ్రామస్థులు ఎలాంటి సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు , ఎస్సై పివిఎన్ రావు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు.ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్యలకి, రెవిన్యూ కి సంబందించి 52 దరఖాస్తులు, డిపిఓ 5, డిఎంఅండ్ హెచ్ఓ 4, డిడబ్ల్యూఓ 3, మిగిలిన, 26 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని పేర్కొన్నారు. మొత్తం 90 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిఈఓ అశోక్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యూఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ కలలుగన్న సమసమాజ నిర్మాణం కోసం యువత ఉద్యమించాలి

**సంస్థాన్ నారాయణ పురం. సెప్టెంబర్ 28. (జనం సాక్షి):**



భారత విప్లవకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా సంస్తాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి ఏఐవైఎఫ్ నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు,కొర్ర వినోద్ కుమార్,కొండూరి రవితేజ మాట్లాడుతూ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే తన ప్రాణాలను త్యాగం చేసిన మహోన్నత విప్లవ యోధుడని కొనియాడారు. దేశం కోసం ఆయన చూపిన ధైర్యం, త్యాగం, దేశభక్తి నేటి తరానికి, స్ఫూర్తిదాయకమని అన్నారు.భగత్ సింగ్ ఆలోచనలు, దేశభక్తి, నిస్వార్థ సేవా భావాన్ని నేటి యువత ఆదర్శంగా వారు పిలుపునిచ్చారు. సమాజం కోసం, దేశం కోసం యువత బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు.భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రతి యువజన కార్యకర్తల సమాజంలో జరిగే అసమానతలు, అన్యాయం, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, ఏఐవైఎఫ్ నాయకులు కొండూరు వెంకటేష్, ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ మెంబర్లు పందుల యాదగిరి, వీరమళ్ళ యాదయ్య, సింగపంగ రమేష్,గడ్డం యాదగిరి, కొండూరి వంశీ, అయిత రాజ్ కిరణ్, కొండూరి అఖిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో మెరిసిన మహర్షి విద్యార్థులు..

## గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులు..

**చింతపల్లి, సెప్టెంబర్ 28(జనంసాక్షి)**
కరాటే రాష్ట్రస్థాయి పోటీల్లో మహర్షి విద్యార్థుల ప్రతిభ నిర్వహించిన 11వ తెలంగాణ కరాటే స్టేట్ లెవెల్ ఛాంపియన్‌షిప్ (నేషనల్ కరాటే టోర్నమెంట్)లో చింతపల్లి మండలానికి చెందిన మహర్షి స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఈ పోటీల్లో జె. సంకీర్తన కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించగా, జి. వర్షన్ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నాడు. విజేతలకు చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి బహుమతులు అందజేసి అభినందించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి పాఠశాలకు, చింతపల్లి మండలానికి పేరు తీసుకురావడంపై విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మధుసుదన్,యాదగిరి, ప్రిన్సిపాల్, కరాటే మాస్టర్, సురేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కోసం నాలుగు నెలల నిరీక్షణ

○20 ఏళ్ల అనుభవం ఉన్నా కార్డు కోసం ఎదురుచూపులే..
○అక్రిడిటేషన్ లేక సంక్షేమ ప్రయోజనాలకు దూరం
○కలెక్టరేట్ ఎదుట వర్కింగ్ జర్నలిస్టుల ఆందోళన
○సమస్యను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశం..

**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 28, (జనంసాక్షి):** ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సమస్యే నెలల తరబడి పరిష్కారానికి నోచుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుని నాలుగు నెలలు గడుస్తున్నా కార్డులు అందకపోవడంతో వర్కింగ్ జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. జిల్లాలో అనేక సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న పలువురు వర్కింగ్ జర్నలిస్టులు నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో అక్రిడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే దరఖాస్తులు సమర్పించి నెలలు గడుస్తున్నా ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా రెండు దశాబ్దాలుగా వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులు సైతం అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడంపై ఆందోళన వ్యక్తమైంది.



**కార్డు లేక ప్రయోజనాలకు దూరం**

అక్రిడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు మాత్రమే కాదని, దాని ఆధారంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలకు అందాల్సిన పలు సంక్షేమ ప్రయోజనాలు ముడిపడి ఉన్నాయని ఆందోళనకారులు తెలిపారు. కార్డుల జారీ ఆలస్యం కారణంగా హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ సదుపాయాలను పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ తమ వృత్తి బాధ్యతలు నిర్వర్తిస్తున్న జర్నలిస్టుల దరఖాస్తుల విషయంలో నెలల తరబడి జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. అర్హత కలిగిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి, పెండింగ్ ప్రక్రియను పూర్తి చేసి అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**కలెక్టర్‌ను కలిసిన జర్నలిస్టులు**

ధర్నా అనంతరం జర్నలిస్టులు జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి వెంటనే కార్డులు జారీ చేయాలని కోరారు. జర్నలిస్టుల వినతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ స్పందిస్తూ సంబంధిత సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులను పిలిపించి అక్రిడిటేషన్ ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్డుల మంజూరుకు సంబంధించి అనుమతులు రావాల్సి ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించినట్లు తెలిసింది. దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీంతో నెలల తరబడి కొనసాగుతున్న అక్రిడిటేషన్ సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి సారించడంతో త్వరలోనే పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని జర్నలిస్టులు వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జర్నలిస్టులు మొగిలిపాక మురళీకృష్ణ, చింతల చిరంజీవి,కొండ జంపన్న, ధర్నా కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో టియుడబ్ల్యూ ఐజేయు యూనియన్ నుండి ఎలక్ట్రానిక్ మీడియా 10 టీవీ నాగచంద్ర,కోలా కుమార్తో పాటు పలువురు సీనియర్ పాత్రికేయులు సంఘీభావం తెలిపారు.



## మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

**తుర్కపల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** మత్తు పదార్థాలు వాడటం వల్ల జీవితాలు నాశనం అవుతాయని ప్రధానోపాధ్యాయుడు రాపెల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నషా ముక్త యువ కార్యక్రమంలో భాగంగా తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఆరోగ్య కేంద్ర సీహెచ్ఓ సత్యనారాయణ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు జానీ పాషా, సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ ఐ కె ఎమ్ ఎస్ జాతీయ మహాసభలకు తరలి వెళ్లిన నాయకులు

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** ఖమ్మం పట్టణంలో సోమవారం జరిగే ఏఐకేఎంఎస్ జాతీయ మహాసభలకు మండలంలోని తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం, కొమ్మాల గ్రామం నుంచి ఏఐకేఎంఎస్ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు శంకర్, ధర్మాజీ, శిగరంజిత్ పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎనిమిది దరఖాస్తులు

**నేరేడుచర్ల, సెప్టెంబర్ 28(జనంసాక్షి):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు 08 దరఖాస్తులు వచ్చాయని మండల ఎంపీఓ నాగరాజు తెలిపారు. వీటిలో రెవిన్యూ డిపార్ట్మెంట్ కు సంబంధించి 05 దరఖాస్తులు,హౌసింగ్ డిపార్ట్మెంట్ సంబంధించి 02, ఇరిగేషన్ సంబంధించి 01 దరఖాస్తు ఉన్నాయని, మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని అయన తెలిపారు.

## వికసిత్ గ్రామ పంచాయతి ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** వీబీజీ రామ్ జీ పథకం ద్వారా వికసిత్ గ్రామ పంచాయతి ప్రణాళికలను గ్రామల వారీగా సిద్ధం చేయాలని ఎంపీడీఓ పల్లపు రూన్సీ కోరారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వికసిత్ గ్రామ పంచాయతి ప్రణాళిక (వీజీపీపీ)తయారీపై సర్పంచులు, కార్యదర్శులు, వీబీజీ రామ్ జీ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీజీపీపీలను గ్రామ పంచాయతీల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక వసతులు గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టటకు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ నాగయ్య, టీఏలు యాదమ్మ, దీపిక, నాగమణి, సర్పంచులు, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





## ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం

**జాజిరెడ్డిగూడెం మండల సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చునని మండల ఎంపీడీవో వల్లపు ఝాన్సీ చెప్పారు. సోమవారం ఎంపీడీవో కార్యక్రమంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ సమ్మెట అశ్విని, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

### సామాజిక సేవలో సీనియర్ సిటిజన్ల చైతన్య బాట

**ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి**

ఆత్మకూర్ మండల సీనియర్ సిటిజన్ సభ్యుల ఆధ్వర్యంలో వారోత్సవాల కార్యక్రమాన్ని సోమవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సమావేశం ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్లకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సభ్యుల అభిప్రాయాలను తీసుకుని నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వృద్ధుల ఆరోగ్యం, శారీరక చురుకుదనాన్ని పెంపొందించేలా వినోదాత్మక ఆటలు, పోటీలు నిర్వహించగా సీనియర్ సిటిజన్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని కలిసి విద్యార్థుల్లో సీనియర్ సిటిజన్ల పట్ల గౌరవం, బాధ్యత, అవగాహన పెంపొందించే కార్యక్రమాలపై చర్చించారు. విద్యార్థులకు సీనియర్ సిటిజన్లపై అవగాహన కల్పించే విధంగా పరీక్ష నిర్వహిస్తామని హెడ్‌మాస్టర్ తెలిపారు. పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచే విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించే విషయంపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సామ నర్సిరెడ్డి, సెక్రటరీ మజ్జిగ నర్సయ్య, మండల కమిటీ అధ్యక్షులు లోడి శంకర్ గౌడ్, సెక్రటరీ కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి, గౌరవ సలహాదారు, రిటైర్డ్ టీచర్ యాస పద్మారెడ్డి, ఉపాధ్యాయులు నరసయ్య, పరకాల శంకరయ్యతో పాటు ఇతర సిబ్బంది, సీనియర్ సిటిజన్ సభ్యులు పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

**చైర్మన్‌గా డా. ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్‌గా చల్లగుల్ల నాగేశ్వరరావు**

**పాల్వంచ ఐఆర్‌సీఎస్ భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తాం: కలెక్టర్ అంకిత్**

**భద్రాద్రి కొత్తగూడెం ,సెప్టెంబర్28 (జనంసాక్షి):** కొత్తగూడెం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. జిల్లా శాఖ నూతన చైర్మన్‌గా డా. ఎస్.ఎల్. కాంతారావు, వైస్ చైర్మన్‌గా చల్లగుల్ల నాగేశ్వరరావు, కోశాధికారిగా తోటమల్ల బాలయోగి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా వై. సూర్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మరో 11 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఎన్నికల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించిన అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల అధికారులను నూతన కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పాల్వంచలో ఐఆర్‌సీఎస్‌కు కేటాయించిన స్థలంలో భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అదేవిధంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) కార్యక్రమాలను నిర్వహించేలా ఐక్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించడంతో పాటు, రెడ్ క్రాస్ సేవలను విద్యార్థులు, ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా శాఖ అభివృద్ధికి, సేవా కార్యక్రమాల విస్తరణకు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు.



# కీర్తి' కిరీటం.. 'ఉపాధి' సైన్యం.. 'జలసిరి' తీరంలో సరికొత్త శకం

○మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ షీలాఆర్ సాహెబ్, ఎంపీఓ షేక్ మీరా సూచనలతో అద్భుత ప్రణాళిక

○సర్పంచ్ నల్లమల్ల కీర్తి చొరవ.. క్షేత్రస్థాయి సిబ్బంది సమిష్టి కృషితోనే రికార్డు విజయం

○ఎర్రగడ్డలో నిండుకుండలా మారిన పంటకుంట.. రైతు సురేష్ పొలంలో జలకళ



**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 28 (జనం సాక్షి)** ప్రభుత్వ పెద్దల మేధస్సు నుంచి పుట్టిన ఒక అద్భుతమైన ఆలోచన.. క్షేత్రస్థాయికి చేరితే ఎలా ఉంటుందో చూడాలంటే తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామ శివారుకు వెళ్లాల్సిందే. ముఖ్యమంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా, దూరదృష్టితో ప్రవేశపెట్టిన 'తెలంగాణ జలసిరి' పథకం.. కేవలం ప్రభుత్వ జీవోలకో, కార్యాలయాల ఫైళ్లకో పరిమితం కాలేదు. మండలం మొత్తం మీద అందరికంటే ముందే, ఎక్కడా అలసత్వానికి తావివ్వకుండా యుద్ధప్రాతిపదికన ఈ పథకం కింద మొట్టమొదటి పంటకుంట (ఫామ్ పాండ్) నిర్మాణం పూర్తి చేసుకుని ఇక్కడి యంత్రాంగం రికార్డు సృష్టించింది. మొన్నటివరకు వట్టిపోయిన నేల.. నిన్న కురిసిన వానకు నేడు నిండుకుండలా మారి, భూగర్భ జలాల గుండెల్లో అమృతాన్ని నింపుతోంది! కాగితాల మీద ఉండే పథకాల రాతలను దాటుకుని, రైతు పొలంలో పచ్చని పంటల గీతలను గీస్తూ ఆవిష్కృతమైన ఈ 'జలచిత్రం'.. ఇప్పుడు అందరినీ మంత్రముగ్ధులను చేస్తోంది.

**అధికారుల దిశాదర్శనం.. సర్పంచ్, సిబ్బంది సమిష్టి శ్రమ**

ఒక పథకం ప్రకటించడం సులువే కానీ, దానిని మండలంలోనే అందరికంటే ముందే పూర్తి చేసి చూపించడం వెనుక నిరంతర పర్యవేక్షణ దాగి ఉంది. ముఖ్యంగా, తిరుమలాయపాలెం మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ షేక్ సిలార్ సాహెబ్. మండల పంచాయతీ అధికారి షేక్ మీరా. ల దిశాదర్శనం, సమర్థవంతమైన సూచనల మేరకు మండల ఉపాధి హామీ యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందుకు సాగింది. ముఖ్యమంత్రి ఆశయాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలనే తపనతో ఎర్రగడ్డ గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ (౧౦) మరియు ఉపాధి హామీ సిబ్బంది సమిష్టిగా చేతులు కలిపారు. ఎక్కడా అలసత్వానికి తావివ్వకుండా, అర్హులైన రైతును ఎంపిక చేసి, రికార్డు సమయంలో ఈ పంటకుంట నిర్మాణాన్ని పూర్తి చేశారు. కేవలం నిర్మాణం పూర్తి చేయడమే కాకుండా, పడే ప్రతి వర్షపు చుక్కా ఇందులోకి వచ్చేలా వారు చేసిన ప్రణాళిక అద్భుత ఫలితాన్ని ఇచ్చింది.

**రైతాంగానికి నూతన ఉత్తేజం..**

ఈ ఒక్క పంటకుంట సాధించిన విజయంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు సైతం తమ పొలాల్లో కూడా ఇలాంటి నిర్మాణాలు చేసుకోవాలని ఉత్సాహం చూపిస్తున్నారు. వృథాగా పోయే వర్షపు నీటిని ఒడిసిపట్టి, కరవు కాలంలో పంటలకు ప్రాణం పోసే ఈ అద్భుత ప్రయోగం అన్నదాతల్లో సరికొత్త ధీమాను నింపింది. ప్రభుత్వ అద్భుతమైన విజన్‌కు, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధుల 'మిషన్' తోడైతే ఫలితం ఎలా ఉంటుందో నిరూపించిన తిరుమలాయపాలెం 'జలసిరి' పంటకుంట.. ఇప్పుడు మిగతా ప్రాంతాలకు ఒక రోల్ మోడల్‌గా నిలిచింది.



## మండల కేంద్ర సమీపంలోని సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

**రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి ఆలయం నిర్మాణం చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీను**

**కామేపల్లి,సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** కామేపల్లి మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, నిధులు మంజూరు చేసి ఆలయ గోపురం నిర్మించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ శ్రీను విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం ఖమ్మంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే (ప్రజావాణి) కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ గిరిజనుల సాంప్రకృతి సాంప్రదాయాలను అనుకూలంగా వారి వేశదరణలు ఆకర్షణ మైనదని సానుకూలంగా స్పందించి త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమరుకు న్యాయం జరిగేటట్టు చూస్తామని అన్నారు.ఈ సందర్భంగా బాదావత్ శ్రీను మాట్లాడుతూ, కామేపల్లి మండలంలోని 24 గ్రామ పంచాయతీలు,59 శివారు గ్రామాల్లో గిరిజనులు అత్యధిక సంఖ్యలో నివసిస్తున్నారని తెలిపారు.మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబర్ 103లో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని,ఆ స్థలాన్ని సంత్ సేవాలాల్ మహారాజ్,మేరా మా యాడి ఆలయ నిర్మాణానికి కేటాయించాలని కోరారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు జరపలా రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు హెల్ప్‌డెస్క్ ప్రారంభం

**అర్హులైన పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలి**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటరు నమోదు ప్రక్రియపై అవసరమైన సహాయాన్ని అందించేందుకు హెల్ప్‌డెస్క్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ వివరాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవడంతో పాటు, గతంలో ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ ప్రస్తుత ఎన్నికల ప్రక్రియలో తిరిగి నమోదు చేసుకోవాల్సిన వారు కూడా హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును నమోదు చేసుకుని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.

## ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా బుడిగ చక్రవర్తి ఎన్నిక



**గరిడేపల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** గరిడేపల్లి మండల కేంద్రంలో సూర్యాపేట జిల్లా ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ పందిటి నవీన్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల కమిటీని ఎన్నుకున్నారు.గరిడేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గరిడేపల్లి మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడిగా బుడిగ చక్రవర్తిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని యూనివర్సిటీలు, డిగ్రీ, జూనియర్ కళాశాలలు, వివిధ విద్యాసంస్థల్లో మాదిగ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పరిష్కరించేందుకు కమిటీలు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నకిరేకంటి రవి, ఉపాధ్యక్షుడు దూడెం వినోద్ , ప్రధాన కార్యదర్శి బరిగల సతీష్ , కోశాధికారి ఆలంపల్లి శేఖర్ , రాయినిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు తిమోతి రాజు, మాచర్ల కనకయ్య, మచ్చ గురేష్, మాచర్ల నాగార్జున, మచ్చ సురేష్, పిట్ట వెంకటేష్, వట్టెపు మధు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సంస్థలను రాజకీయాలకు వాడుకోవద్దు..

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు..**




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28( జనం సాక్షి )** ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ వ్యవస్థలపై నిందలు వేయడం అలవాటుగా మారిందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. సోమవారం ఖమ్మంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ఫలితాలు రాగానే ఈసీపై ఆరోపణలా?ఎన్నికల్లో ఓటమి ఎదురైన ప్రతిసారీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘాన్ని, ఈవీఎంలను, ఇతర రాజ్యాంగ సంస్థలను తప్పుపట్టడం సరికాదని కోటేశ్వరరావు అన్నారు. గతంలో ఈవీఎంలపై ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకుని కొత్త ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్‌కు అధికారం వచ్చిన సందర్భాల్లో ఇదే ఎన్నికల సంఘంపై ఇలాంటి ఆరోపణలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ఎన్నికల కమిషనర్ల మధ్య ఫైళ్లపై చర్చలు జరగడం, అధికారిక అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేయడం పరిపాలనా ప్రక్రియలో సహజమేనని ఆయన అన్నారు. అధికారులు ఒకరితో ఒకరు చర్చించకుండా ప్రతి నిర్ణయానికీ గుడ్డిగా సంతకాలు చేస్తే అదే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషనర్లను రబ్బర్ స్టాంపులుగా అభివర్ణించేదని వ్యాఖ్యానించారు. ఇప్పుడు అంతర్గత చర్చలను కూడా సంస్థలో సంక్షోభంగా చిత్రీకరించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.సెప్టెంబర్ 26న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి సమావేశమై పలు అంశాలపై చర్చించారని కోటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఎన్నికల సంఘం అధికారికంగా వెల్లడించిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని పక్కనపెట్టి ఎన్నికల సంఘంలో విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణను ఓట్ల దొంగతనంగా చిత్రీకరించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని కోటేశ్వరరావు అన్నారు. ఓటర్ల జాబితాలో ఉన్న లోపాలను గుర్తించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, పునరావృత నమోదులను సరిచేయడం, అర్హత లేని నమోదులను పరిశీలించడం వంటి చర్యలు ఎన్నికల జాబితా శుద్ధీకరణలో భాగమన్నారు.బోగస్ ఓట్లు, నకిలీ నమోదులు, చట్టబద్ధ అర్హత లేని వ్యక్తుల పేర్లను గుర్తించి తొలగించే చర్యలపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తోందని కోటేశ్వరరావు ప్రశ్నించారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండాలని కోరుకోవడం ప్రతి రాజకీయ పార్టీ బాధ్యత అని అన్నారు. అక్రమ నమోదులను తొలగించడం వల్ల అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా చూడాల్సిన అవసరం కూడా ఉందన్నారు.ఈ సమావేశంలో..... ఎస్ ఐ ఆర్ ,జిల్లా కన్వీనర్ భూక్య శ్యాంసుందర్ నాయక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల నాగేందర్, మందడపు సుబ్బారావు , పాలేరు అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు రవిరాథోడ్ ,ఆఫీస్ సెక్రటరీ రవి గౌడ్, జిల్లా నాయకులు హతయ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ అస్తవ్యస్తం

## ఎవరు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళతారో తెలియదు

**కల్లూరు సెప్టెంబర్ 28(జనంసాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించి ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు కల్లూరులో కోట్లాది రూపాయలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మించి ప్రజలకు అందుబాటులో తెచ్చారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ఎవరిష్టం వారిదిగా వ్యవహరిస్తూ పేదలకు వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలం అవుతుంది. సుమారు 10.50 కోట్ల రూపాయలతో అధునాతనమైన బిల్డింగులు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది. వైద్యుల్ని పూర్తిస్థాయిలో నియమించటం కోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కల్లూరులో సిహెచ్ సి ఏర్పాటు చేసిన దగ్గర నుండి నిర్వహణకు పూర్తిస్థాయిలో విధులు నిర్వహిం చేందుకు సూపర్డెంట్ను నియమించకపోవడం ప్రజలకు శాపంగా మారింది. డిప్యూటేషన్ పై సూపర్డెంట్ నియమించటం తో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వైద్యులు విధులకు అప్పుడప్పుడు వస్తు ఒకటి రెండు గంటలు పని చేస్తూ వెళుతూ ఉంటే కింది సిబ్బంది అదే అలుసుగా తీసుకొని వారు అదే రీతిలో నడుస్తుండటంతో ప్రజలకు వైద్యం ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం సూపర్డెంట్ గా పనిచేస్తున్న వైద్యాధికారి ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణాజిల్లా తిరువూరులో ప్రైవేట్ హాస్పటల్ నిర్వహిస్తూ అక్కడే ఎక్కువ సమయం కేటాయిస్తూ ఎప్పుడో ఒకసారి కల్లూరు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కువచ్చి అలా విజిట్ చేసి వెళ్ళిపోతుంటారు. ఆస్పత్రికి ఎవరు వెళ్ళిన సూపర్డెంట్ ఎక్కడ అంటే ఇప్పుడే బయటికి వెళ్లారు వస్తారు అనే సమాధానం చెబుతారు. అసలు ఆయన ఎప్పుడు వస్తారు ఎవరికి తెలియదు . రోగులు వచ్చి ఓపి రాయించుకొని వైద్యుల కోసం ఎదురుచూపే ప్రతిరోజు జరిగే నిత్య సత్యం .పర్మినెంట్గా సూపర్నెంట్ ను నియమిస్తే అతనికి పూర్తిస్థాయి బాధ్యత ఉంటుంది. డిప్యూటేషన్ పై వచ్చిన వారు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో ఇదేమిటని ప్రశ్నిస్తే ఇది నా డ్యూటీ కాదు ఏదో డిప్యూటేషన్ మీద వచ్చాను, వద్దంటే వెళ్ళిపోతాను అంటూ ప్రశ్నించిన వారిని బెదిరించటం పరిపాటిగా మారింది.



**ఆసుపత్రిలో పూర్తిస్థాయి డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలి**
సిహెచ్సి హాస్పిటల్లో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 14 మంది డాక్టర్లు ఉండాలి.. ప్రస్తుతం ఐదుగురు డాక్టర్లు పనిచేస్తున్నారు. ఇద్దరు పర్మనెంట్ డాక్టర్లు. మత్తు డాక్టర్ అశోక్, జనరల్ మెడిసిన్ రంజిత్ లు.. డిప్యూటేషన్ పై డాక్టర్లు ముగ్గురు ఒకరు సూపర్డెంట్, బానోత్ రమేష్, ఈ ఎన్ టి డాక్టర్ రవికుమార్ , ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్, మహిళా డాక్టర్ నికిత . ఉన్నారు. భర్తీ చేయాల్సిన డాక్టర్ పోస్టు పిల్లల వైద్యులు, స్త్రీల వైద్యులు, డెంటల్, ఆర్థోపెడిక్, నేత్ర వైద్య నిపుణులు, న్యూరాలజిస్ట్, చేస్ట్ ఫిజీషియన్, జనరల్, మెడిసిన్, యూరాలజిస్ట్, తదితర పోస్టులకు వైద్యులను నియమించాల్సి ఉంది. అదేవిధంగా ఎక్సరే, ఈసీజీ, ల్యాబ్ నిర్వహణకు సంబంధించి సిబ్బందిని నియమించాలి.
ప్రస్తుతం ప్రభుత్వ పరంగా 14 మంది నర్సులు, ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక ఎఫ్ ఎన్ ఓ విధులు నిర్వహిస్తున్నారు. అవుట్సోర్సింగ్ లో 17 మంది సిబ్బంది ఉన్నారు. ఇంకా 15 మందికి పైగా సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉంది.
ప్రస్తుతం పేషంట్ కేర్లుగా ఐదుగురు. సెక్యూరిటీ విభాగంలో నలుగురు, శానిటేషన్ స్వీపర్లుగా ఏడుగురు, సూపర్వైజర్ గా ఒకరు పని చేస్తున్నారు. ఆస్పత్రి నిర్వహణ సక్రమంగా నిర్వహించకపోవటం, సిబ్బంది పట్ల సమన్వయం లేకపోవడంతో పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రత ఆసుపత్రిలో అస్తవ్యస్తంగా తయారయింది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి ఉంది. బాత్రూమ్స్ వాటర్ సప్లై సక్రమంగా లేదు.. పైపుల లీకేజీలు, ఉన్నాయి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం బ్లీచింగ్ చల్లకపోవడం వాటర్ ట్యాంకులు క్లీనింగ్ లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కొంతమంది శానిటేషన్ సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు. అర్హత లేని ఒక శానిటేషన్ మహిళను సెక్యూరిటీ గార్డుగా నియమించారని. ఆమె డ్యూటీ సక్రమంగా చేయట్లేదంటూ ఆరోపణలు ఉన్నాయి.. అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్ తో సూపర్వైజర్ గా పనిచేస్తున్న వ్యక్తి మిగతా సిబ్బందికి సంబంధించి లేనిపోని ఫిర్యాదులు చేస్తూ సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**ప్రభుత్వ ఆసుపత్రిలో పర్మినెంట్ సూపర్డెంట్ నియమించాలి**
పేద ప్రజలకుసక్రమంగా వైద్యం అందాలంటే ఆసుపత్రిలో పర్మినెంట్ సూపర్డెంట్ నియమించడంతోపాటు పర్యవేక్షణ కూడా సక్రమంగా చేస్తేనే పేద ప్రజలకు సరైన వైద్యం అందుతుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఆసుపత్రి నిర్వహణపై పర్యవేక్షణ పెంచితేనే ఆసుపత్రిలో పరిశుభ్రతతో పాటు పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని అందుకు జిల్లా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## ఓట్ల చోరీకి నిరసనగా ఖమ్మం ధర్నా చౌక్‌లో కాంగ్రెస్ మహా ధర్నా

### సీఈసీ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి )**
ఏఐసీసీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం ధర్నా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ మహా ధర్నా నిర్వహించింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఈ మేరకు అధికారులకు మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్, అసిఫ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా ఈ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించరాదని, ప్రతి అభ్యంతర దరఖాస్తును సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలిచేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలని అన్నారు. రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా చూడటానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పిలుపు మేరకు క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, ఆత్మ కమిటీ చైర్మన్లు మట్టూరి



వేంకటేశ్వరరావు, దిరిశాల చిన్న వేంకటేశ్వరరావు, కర్నాటి కోటేశ్వరరావు, మార్కెట్ చైర్మన్లు వెన్నుపూసల సీతారాములు, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మిక్కిలినేని మంజుల నరేంద్ర, లకవత్ సైదులు నాయక్, ముక్తార్, కమర్తపు మురళి, పల్లెబోయిన భారతి చంద్రం, పైడిపల్లి సత్యనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్, ఖాజా మురళి, ఏలూరి రవికుమార్ ఏలూరి రవికుమార్ మరియు డివిజన్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు , బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ప్రజాస్వామిక వాదులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేసిన శ్రేణులు అందరికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.




## పాఠశాలలకు 3.40 లక్షల తో 50 డస్క్ బల్లాలు పంపిణీ

**కల్లూరు సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
స్ఫూర్తి సహకారంతో మండలంలో నాలుగు ప్రాథమిక పాఠశాలలో ఎన్ డబ్ల్యు ఏ ఆశ్రయ అమెరికా ఫౌండేషన్ వారి సౌజన్యంతో 3.40 లక్షల విలువ గల 50 డస్క్ బెంచీలను నాలుగు పాఠశాలలకు సోమవారం పంపిణీ చేశారు. ఇటీవల స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వాల్యూ దృష్టికి తీసుకోవడంతో 15 రోజులు వ్యవధిలోనే 50 డస్క్ బెంచీ లు పాఠశాలకు వితరణ అందజేయడం విశేషం
చెన్నూరు కాంప్లెక్స్ పరిధిలోని చెన్నూరు ఎంపీపీ ఎస్ ( హెచ్ డబ్ల్యు ) 12, ఎంపీపీస్ చెన్నూరు 15, ఎంపీపీస్ వెంకటరాంపురం 14, ఎంపీపీస్ రావికంపాడు 5, కల్లూరు బాలికలున్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలోని ఎంపీపీస్ అడివిబోడిమల్లె పాఠశాల 4 . డస్క్ బెంచీలు అందజేశారు. జడ్.పి.హెచ్.ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వి ఝాన్సీ రాణి, అడిగిన15 రోజుల వ్యవధిలోనే బెంచీలు ఏర్పాటు చేసినందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా ఎన్ డబ్ల్యు ఏ ఆశ్రయా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమం చెన్నూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నల్లజాల కిషోర్, చెన్నూరు కాంప్లెక్స్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మధు, చెన్నూరు హ్యాబిటేషన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యర్నం అప్పారావు, మందడపు రమాదేవి , యర్నం నాగరాజు, ధరావత్ రాజు, స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## 20 ఏళ్ల తర్వాత ఏకగ్రీవంగా రెడ్‌క్రాస్ పాలకవర్గం

**చైర్మన్‌గా డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు..**

**వైస్ చైర్మన్‌గా చల్లగుండ్ల నాగేశ్వరరావు..**

**భద్రాచలం సెప్టెంబరు 28 (జనంసాక్షి)**
భద్రాచలం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సుమారు 20 ఏళ్ల తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈసారి పోటీ తీవ్రంగా ఉంటుందని భావించినప్పటికీ, పట్టణంలోని ప్రముఖులు, సొసైటీ సభ్యులు, ఇరువర్గాల మధ్య జరిగిన సంప్రదింపులతో ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. దీంతో నెల రోజులుగా సాగిన ఎన్నికల ఉత్కంఠకు సోమవారం తెరపడింది. నూతన పాలకవర్గం చైర్మన్‌గా సీనియర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా మాజీ ఉద్యోగ సంఘాల నాయకుడు, భద్రాచలం కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చల్లగుండ్ల నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. కోశాధికారిగా తోటమల్ల బాలయోగి ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎంబీ నర్సారెడ్డి, పల్లంటి దేశప్ప, యోగి సూర్యనారాయణ, బీబీజీ తిలక్, ఎడవల్లి కృష్ణ, అవులూరి సత్యనారాయణ, బానోత్ హరిచంద్ర నాయక్, జక్కం ప్రసాద్, ఖమ్మం పార్టీ రవి, సతీష్, పాండురంగ విట్టల్, వేముల కామేశ్వరరావు తదితరులు ఎన్నికయ్యారు. మొత్తం 15 మందితో నూతన పాలకవర్గం కొలువుదీరింది.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సూర్యాపేట జిల్లా నూతన మేనేజ్మెంట్ కమిటీ ఛైర్ పర్సన్ గా ఇరిగి కోటేశ్వరి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్మన్ గా బండారు రాజా, ట్రెజరర్ గా పెద్దిరెడ్డి గణేష్, స్టేట్ ఈసీ మెంబర్ గా తోట శ్యామ్ ప్రసాద్, జిల్లా డైరెక్టర్లుగా మీలా మహాదేవ్, జె.శశిధర్, సవరాల సత్యనారాయణ, వెంపటి పురుషోత్తం, మహమ్మద్ ఫసియొద్దీన్, చింతమళ్ళ నిర్మల్ కుమార్, పొనుగోటి నిర్మల, డా.జె.దశరథ, జె.శ్రీహరిరావు, కొమరగిరి రంగారావు, డి.కరుణాకర్ రెడ్డి ఎన్నికయ్యారు.



# నషా ముక్త్ భారత్‌పై ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్, అధికారులు



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28( జనంసాక్షి)**
ంబిస్ వ్యాధి నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులకు నిర్వహించిన రేబిస్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ× రేబిస్ వైరస్ వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధి అని, ప్రధానంగా సోకిన జంతువుల కాటు ద్వారా మనుషులకు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే రేబిస్ మరణానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే కుక్కలకు దూరంగా ఉండాలని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు.కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో బాగా శుభ్రంగా కడగాలని, అనంతరం ఎలాంటి ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్ అత్యంత ముఖ్యమైన మార్గమని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీటిని చూసినా లేదా తాగేందుకు ప్రయత్నించినప్పుడు భయం (హైడ్రోఫోబియా), గాలికి భయం (ఏరోఫోబియా), అసహజ ప్రవర్తన వంటి లక్షణాలు రేబిస్‌లో కనిపించే అవకాశం ఉందని వివరించారు.సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న రేబిస్ అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలకు రేబిస్ వ్యాధి, నివారణ చర్యలు, వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రేబిస్‌ను నివారిద్దాం... ప్రాణాలను కాపాడుకుందాం అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.

**నషా ముక్త్ భారత్‌పై ప్రతిజ్ఞ**
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తో పాటు అదనపు కలెక్టర్లు, అధికారులు నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ :**
అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం?2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు సీనియర్ సిటిజన్స్ వెల్-బీయింగ్ అండ్ ఎంపవర్‌మెంట్ వీక్?2026 నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 24న వారోత్సవాల ప్రారంభం, 25న సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం?సంక్షేమ దినోత్సవం, 26న వృద్ధాశ్రమాల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధులపై వేధింపుల నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 29న తరాల మధ్య అనుబంధం?అభ్యసన దినోత్సవం, 30న యాక్టివ్ ఏజింగ్, వెల్‌నెస్, ఇంటర్ జెనరేషనల్ వాక్‌థాన్ నిర్వహించనున్నారు.అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వృద్ధుల సంక్షేమం, సాధికారతకు సంబంధించిన సహాయం కోసం ఎల్డర్‌లైన్ 14567ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అరుణపతాకాల ఎర్ర సముద్రమైన ఖమ్మం ఖిల్లా



**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
ఏఐకేయంయస్ 4వజాతీయమహాసభల సందర్భంగా సోమవారం ఖమ్మం పురవీదులు ఎరుపు మయం అయ్యాయి.ఉభయతెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా, బీహార్, పంజాబ్, ఝార్ఖండ్,పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుండి వచ్చిన మహాసభలు ప్రతినిధులు, రైతుకూలీ లు ప్రదర్శనలో పాల్గొన్నారు.ప్రదర్శన స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి మొదలై ఎర్రజెండాలు చేతబట్టి మయూరి సెంటర్, అంబేద్కర్ సెంటర్,ఇల్లెందుక్రాస్ రోడ్ మీదుగా బహిరంగ సభాస్థలి యస్ఆర్ బిజియన్ఆర్ కళాశాల కు చేరుకోవడానికి గంటన్నర సమయం పట్టింది.ప్రదర్శన అగ్రభాగాన కొమ్ము కళాకారులు, గిరిజన కళాకారులు, బంజారా కళాకారులు,డబ్బు,కోలాటం బృందాల కళాప్రదర్శనలు ఆకట్టు కునున్నాయి. ఈప్రదర్శనకు వివిధ రాష్ట్రాల జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు నాయకత్వం వహించారు.ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకట్రామయ్య,ప్రధాన కార్యదర్శి అశీస్ మిట్టాల్,వెస్టుబెంగాల్ సుజయ్ ఝ, ఒరిస్సా నేత బాలచందర్ షడంగి, ఆంధ్రప్రదేశ్ నాయకులు సుధాకర్,చిట్టి పాటి వెంకటేశ్వర్లు, పంజాబ్ నిర్భయంతో సింగ్, తెలంగాణా నుండి మండల వెంకన్న,వి.కోటేశ్వరరావు,బిక్షం,, దుర్గాప్రసాద్,గౌని ఐలయ్య,జెవిచలపతి రావు,బందారి ఐలయ్య ,ఆహ్వానసంఘం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్,టి.వేణుతదితరులు నాయకత్వం వహించారు.ప్రదర్శన ఆసాంతం పట్టణ ప్రజలను ఆకట్టుకొంది.ప్రదర్శన ముందు కళా బృందాల ప్రదర్శన పట్టణ ప్రజలు ఆసక్తికరం గా లకించారు.

# భగత్ సింగ్ ఆశయాలతో ముందుకు సాగుదాం



**మధిర, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
భారత ఉపఖండంలో భగత్ సింగ్ దేశం కోసం మహోన్నతమైన ప్రగతిశీల ప్రయోజనాల కోసం తమ నిండు ప్రాణాలు అర్పించి భగత్ సింగ్ భారత ఉపఖండాన్ని ప్రభావితం చేశాడని ఏఐఎస్ఎఫ్ మండల సహాయ కార్యదర్శి గుగులోత్ హుస్సేన్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సంపసాల సాయి అన్నారు.స్థానిక మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో సోమవారం నాడు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్119 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాదిమంది భారతీయు లను విప్లవ పంథావైపు నడిపించి ఇంక్వి లాబ్ జిందాబాద్ అనే పోరాట నినాదాన్ని భారతీయ ప్రజలతో నినదించారని వారు అన్నారు.అందుకే భారత ప్రజల మనసుల్లో నేటికీ భగత్ సింగ్ పేరు భారత ప్రజల హృదయాలలో శాశ్వతంగా నాటుకపోయాయి. నాటి నుండి నేటి వరకు భారత సమాజాన్ని పట్టిపీడిస్తున్న సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థకు, మతతత్వం,కులతత్వానికి వ్యతిరేకంగా నేటి యువ తరం, విద్యార్థులోకం పిడికిళ్ళు బిగించాలని అన్నారు. దేశం కోసం 23 ఏళ్ల యువకులు పోరాట తరం గాలై కాంతి పరిమళా లను విరజిమ్మేందుకు తమ ప్రాణాలను ఎందుకు లెక్క చేయలేదో నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగు నాట యువకులు భగత్ సింగ్, అల్లూరి సీతా రామరాజు, కొమరం భీముల చరిత్రలు తెలుసుకుంటే వారిలాగే మారిపోతారనే భయంతో మన పాలకులు యువకుల మెదళ్లకు బూజులు పట్టిస్తున్నారని తెలి పారు. ప్రత్యక్షంగా పరోక్షంగా డ్రగ్స్, గంజాయి,కొకైన్ లాంటి మత్తు పదార్థాల ప్రేరేపితానికి పాలక ప్రభుత్వాలే గురి చేస్తున్నాయని అన్నారు. యూట్యూబ్ ట్విట్టర్ వాట్సాప్ చాటింగ్ అశ్లీల సాహిత్యం యు వకుల చేతుల్లో పెట్టి రంగుల ప్రపంచంలో మైమరచి పోయేలా ప్రోత్సహిస్తున్నారని, ఇలాంటి తరుణంలో ప్రగతిశీల భావజాల వ్యాప్తిని విద్యార్థి యువకుల్లోకి తీసుకు పోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. శాస్త్రీయ దృక్పథాన్ని విస్తృతపరిచి ఆరోగ్య వంతమైన మంచి సమాజాన్ని ఏర్పరచు కోవాలనే పట్టుదల, లక్ష్యం యువకులలో పెంపొందించాలని అందులో నుండే ప్రశ్నించేతత్వం ఏర్పడి అసమర్థ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిపై విద్యార్థి యువకులు వెలుగ్వలు సృష్టించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మధిర మండల నాయకులు లోకేష్ సంతోష్ గౌతమ్ కార్తీక్ వెంకట్ అశోక్ గోపి మోహన్ క్రాంతి మాధవ్ మనోజ్,విష్ణు రితిక్ యశ్వంత్ ఏఐవైఎఫ్ మండల నాయకులు సుజిత్ రమేష్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు..

# అలరించిన ప్రజా కళారూపాలు,ప్రదర్శనలు

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
అఖిలభారత కిసాన్ మజ్దూర్ సభల సందర్భం గా యస్ఆర్ & బిజియన్ఆర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో ఉభయ తెలుగు రాష్ట్రలు, తమిళ నాడు, ఒరిస్సా నుండి వచ్చిన ప్రజా కళాకారులు బహిరంగ సభకు ముందు ఇచ్చిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈప్రదర్శనలను అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నిర్వాహణలో జరిగాయి.రైతు కూలీల ఊరేగింపు బహిరంగ సభ ప్రాంగణం లో ప్రవేశించగానే వేదిక పైన తాము కళా కౌశలాన్ని ప్రదర్శించారు.తొలుత జంగారెడ్డి గూడెం ఏజెన్సీ ప్రాంతం నుండి వచ్చిన కొమ్ము కళాకారులు డప్పులు వాంచుతూ లయ బద్ధంగా నృత్యం చేశారు.ఓగ్గు కాదు మల్లక్క అదిలాబాద్ టీం ప్రదర్శించింది,"అన్నదాత రైతన్నా అన్ననృత్యం రైతుపడే బాధలను, దోపిడీ ని వివరించే విధంగా మహిళా బృందం అద్భుతం గా ప్రదర్శన ఇచ్చారు..భద్రాచలం ప్రాంతం నుండి వచ్చిన గిరిజన కళాకారులు బాణాలు ధరించి చేసిన ఆదివాసీ ప్రదర్శన విశేషం గా ఆకట్టుకుంది. గంగిరెద్దు వేషధారణతో ఒకబాలుబృందం ప్రదర్శించిన ప్రదర్శన ఆకట్టుకుంది, ఖమ్మం ప్రాంతంకు చెందిన కోలాటం దళం ప్రదర్శన,మహబూబాబాద్ కు చెందిన మహిళా డప్పుదళం పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది.టేకులపల్లికి చెందిన మహిళలు బంజారా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రీకాకుళం గిరిజన పోరాటం దృశ్యరూపంగా సిక్కోలు యుద్ధం జముకుల కథ ను ఆంధ్రప్రదేశ్ ఉత్తరాంధ్ర కళాకారులు ప్రదర్శించారు.హైదరాబాద్ కళాకారులు అమరుడు నాగన్న స్మృతిలో ఆధునిక మౌన నృత్యరూపకం కవితాత్మకంగా ప్రదర్శించారు. "మనిషి మరణించవచ్చు కానీ పాటకు మరణం లేదు"అంటూ నాగన్న అమరత్వం పైన అద్భుతమైన దృశ్యరూపం ప్రదర్శించారు. సభలో తమిళనాడు కోలాటం జిల్లా నుండి వచ్చిన కళాకారులు తమిళ భాషలో పాడిన ఎర్రజెండా పాటలు ఆకట్టుకున్నాయి.ఒరిస్సాతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజా కళాకారులు వేదిక పై పాటలు




పాడారు.తొలిసారి ఖమ్మం లో వివిధ జిల్లాల, రాష్ట్రంల కళాకారుల కళాబృందాలు కనువిందు చేయడమే కాక ఖమ్మం ప్రజలను ఆకట్టుకున్నాయి. అరుణోదయ తెలంగాణా కళాకారులు ప్రదర్శనలకు నాయకత్వం వహించారు. పి.వేణు,ఉదయగిరి, శ్రీశైలం, వద్దెన్న,బి.,లక్ష్మన్న,జ్యోతి,మంగ, ఉమేష్, మల్లన్న దదితరులుఈ ప్రదర్శనలకు నాయకత్వం వహించారు.బహిరంగసభకు వచ్చిన వేలాది మంది ప్రజలు ప్రజా కళారూపాలను ఆస్వాదించారు.

# హెడ్ కానిస్టేబుల్‌గా కోర్సా వెంకటేశ్వర్లు

**అశ్వాపురం సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
మండలంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోర్సా వెంకటేశ్వర్లుకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా పదోన్నతి బ్యాడ్జిని అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ ఎల్లయ్య, ఎస్సై రాజేష్, ఏఎస్సైలు రామచంద్రారెడ్డి, సూర్యారావుతో పాటు పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లును అభినందించారు. పదోన్నతితో మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.





## ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ముస్లిం మైనారిటీ గురుకులం విద్యార్థినుల ప్రతిభ

### రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక

**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పాఠశాల క్రీడా సమాఖ్య క్రీడా పోటీల్లో ఖమ్మం ముస్లిం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

కుస్తీ పోటీల్లో అండర్?14 విభాగంలో
1. ఎస్‌కే. సఫియా బేగం ? 8వ తరగతి
2. ఎస్‌కే. అనిషా ? 9వ తరగతి
3. ఎస్. సిరిచందన ? 7వ తరగతి

రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.
అదేవిధంగా రబ్బీ క్రీడలో అండర్?14 విభాగంలో
1. కీర్తన
2. ఎస్‌కే. నాదీషా
3. లక్ష్మీబాయి
4. కాన్విక

అండర్?17 విభాగంలో
1. ఎస్‌కే. మైముదా
2. ఎస్‌కే. సనాజ్
3. రూహిమున్నాన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యార్థినుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రిన్సిపాల్ సీత మహాలక్ష్మి, పీఈటీ సైదాబి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ వారిని అభినందించారు.

## భద్రాద్రి రామయ్య హుండీకి కాసుల వర్షం

○ 98 రోజుల్లో రూ.2.12 కోట్ల కానుకలు..

○ విదేశీ కరెన్సీ కూడా..

**భద్రాచలం సెప్టెంబరు 28 (జనంసాక్షి)**
భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామివారి హుండీకి భక్తులు పెద్దఎత్తున కానుకలు సమర్పించారు. సోమవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో 98 రోజుల కాలానికి రూ. 2,12,40,214 ఆదాయం సమకూరింది. గత హుండీ లెక్కింపు జూన్ 22న నిర్వహించగా, అప్పటి నుంచి భక్తులు సమర్పించిన కానుకలను అధికారులు లెక్కించారు. హుండీ లెక్కింపులో 0.170 గ్రాముల మిశ్రమ బంగారం, 1.400 కిలోల మిశ్రమ వెండి లభించాయి. అదేవిధంగా అమెరికా డాలర్లు, ఖతార్ రియాళ్లు, యూఏఈ దిర్హామ్‌లు, ఇంగ్లాండ్ పౌండ్లు, నేపాల్ రూపాయలు, కువైట్ దినార్లు, కెనడా, ఆస్ట్రేలియా డాలర్లు, యూరోలు, సింగపూర్ డాలర్లు తదితర దేశాల కరెన్సీ కూడా హుండీలో లభించింది. భద్రాద్రి రామయ్యను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారిపై తమ భక్తిని చాటుకుంటూ హుండీలో కానుకలు సమర్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.



### అర్హులైన నిరుపేద తురక కాశ కార్మికులకు

## జనరేటర్ స్కీమ్ అందించాలి

### ప్రజావాణిలో తురక కాశ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ బాద్ షా వినతి

**చంద్రుగొండ, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**



అర్హులైన నిరుపేద తురక కాశ కార్మికులకు ప్రభుత్వం మంజూరు చేసిన రాళ్లు కట్ చేసే మిషన్, జనరేటర్ పథకాలను పారదర్శకంగా అందించాలని తురక కాశ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సయ్యద్ బాద్ షా కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సబ్ కలెక్టర్‌ను కలిసి తురక కాశ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజమైన అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తురక కాశ కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, హక్కులకు సంబంధించిన పలు సమస్యలను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల సమస్యలపై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి, వెంటనే జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి (డీఎండబ్ల్యూఓ)ను పిలిపించి సమస్యను పరిశీలించి అర్హులైన కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో తురక కాశ సంక్షేమ సంఘం నాయకులు సబ్ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, మహమ్మద్ నగర్ గ్రామ అధ్యక్షులు షేక్ షంషార్, జిల్లా కోశాధికారి సయ్యద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలి

**మధిర, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**



మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎండీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ మధిర పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ఆధారపడే పేద, మధ్యతరగతి ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. నర్సింగ్ కాలేజీ ఏర్పాటుతో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జంగా నర్సింహారెడ్డి కోరారు. కార్యక్రమంలో లింగంపల్లి అప్పారావు, పల్ల బోతు ప్రసాదు, ఆదూరి అబ్రహం, గండూరి రాంబాబు, శీలం శ్రీనివాస్ రెడ్డి, కస్తాల సతీష్, కొత్తూరు నరసింహారావు, వట్టే సైదులు స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వికసిత్ గ్రామ పంచాయతీతోనే పల్లెల ప్రగతి: డీపీవో డి. అనూష

### జగన్నాథపురం రైతు వేదికలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులకు శిక్షణ

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**



గ్రామాల్లో ఉన్న వనరులను సమర్థవంతంగా గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) డి. అనూష సోమవారం తెలిపారు. జగన్నాథపురం రైతు వేదిక నందు పాల్వంచ, బూర్గంపాడు మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎం ఉ ఖీంట ఉ సిబ్బందికి "వికసిత్ గ్రామపంచాయతీ పనుల ప్రణాళిక తయారీ"పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. గ్రామంలోని పేద, వెనుకబడిన కుటుంబాలను గుర్తించి, వారి జీవనోపాధి పెంపొందించేలా పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. రాబోయే కాలంలో ఎల్ నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, నీటి సంరక్షణ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. భూగర్భ జలాల పెంపునకు కురిసే ప్రతి నీటి బొట్టును నేలలో ఇంకేలా ఇంకుడు గుంతలు, చెక్ డ్యామ్‌లు తదితర నీటి నిల్వ పనులను ముమ్మరంగా గుర్తించి చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ తిరుమలేష్, ఎంపీడీవోలు రాజారావు, జమలారెడ్డి, ఎంపీఓలు శబ్బ, రామకృష్ణ, సర్పంచ్ అనిత, డీఎల్‌ఆర్‌సీ రాజరత్నం, ఎంఈఓ రాజు, శిక్షకులు పోరండ్ల రంగా, వెంకటేశ్వర్లు, కార్యదర్శి చెన్నకేశవులు, ఏపీవోలు రఘుపతి, విజయలక్ష్మిలతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహాకవి గుర్రం జాషువా జయంతి

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**



తెలుగు సాహిత్యంలో సామాజిక అసమానతలను రూపుమాపేందుకు మానవతావాద దృక్పథంతో రచనలు చేసిన మహాకవి గుర్రం జాషువా నిలిచారని కవి, విమర్శకులు అధ్యాపకులు బనాల సైదులు అన్నారు. సోమవారంనాడు ఎస్ఆర్ బిజి ఎన్ఆర్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో విభాగాధిపతి డా.పి.రవి కుమార్ అధ్యక్షతన జాషువా 131వజయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నివాళులు అర్పించిన అనంతరం జాషువా సాహిత్యం-సమకాలీనత అనే అంశంపై విస్తృతోపన్యాసం చేశారు. సామాజిక చింతన, సంఘర్షణ, ప్రశ్నించే తత్వం జాషువా రచనల్లో ఉంటుందని వెల్లడించారు. విశ్వంలో ఆకలి ఉన్నంత వరకు వారి సాహిత్యానికి సమకాలీనత ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.వి.నరసమ్మ, విభాగ అధ్యాపకులు డా.జె.అనురాధ, ఆర్.కోటమ్మ, డా.బి.కిరణ్ కుమార్, డా.కె.కార్తీక్, డా.ఎం.వి.రమణ , వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నున్నా మాధవరావు మృతి కార్మిక రంగానికి తీరని లోటు

### మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కమిటీ

**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబర్ 28 ( జనంసాక్షి )**



ఖమ్మం నగర మినీ ట్రాలీ యూనియన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు నున్నా మాధవరావు (83) సోమవారం తెల్లవారుజామున హార్ట్ అటాక్ తో హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల మున్నూరు కాపు రాష్ట్ర జిల్లా జేఏసీ కమిటీ నాయకులంతా కలిసి తీవ్రగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కమిటీ మాట్లాడుతూ.. నున్నా మాధవరావు కార్మిక రంగంలో సీనియర్ నాయకుడిగా తనదైన సేవలను అందించారని,ముఖ్యంగా ఖమ్మం నగర మినీ ట్రాలీ కార్మికుల సమస్యలు, వారి సంక్షేమం కోసం కృషి చేశారని. కార్మికుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వారి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేశారని గుర్తు చేసుకున్నారు. నున్నా మాధవరావు మృతిపై మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ కన్వీనర్ మదూరి సైదారావు తో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు యర్రా అప్పారావు,కమిటీ సభ్యులు అంతా కలిసి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో జ మాటేటి రవి,రాపర్తి రాజా, నరాల నరేష్ మోహన్, బండి నవీన్ కుమార, బాశెట్టి ఫణికృష్ణ , దేవరపల్లి దుర్గాప్రసాద్ , పోకల ఉమా మహేష్ , మొగిలిశెట్టి నాగరాజు , నాయిని శ్రీకాంత్ , ఆవుల సైదులు, కేత మల్ల నిరంజన్, తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల సంఘం చైర్మన్‌ను తొలగించాలి

### ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ మండలి నాయకులు రాయిరాజా డిమాండ్

**చంద్రుగొండ, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**



ప్రజాస్వామ్యంలో ఓటరే అత్యంత కీలకమైన వ్యక్తి అని, తన ఓటు ద్వారా ప్రతినిధులను ఎన్నుకొని ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాడని ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ మండలి నాయకులు రాయిరాజా అన్నారు. సోమవారం ఉదయం నావా కాంప్లెక్స్ సమీపంలో మాట్లాడుతూ ఆయన, ఓటరుకు ఓటు హక్కు లేకుండా పోయే పరిస్థితులు ఏర్పడకుండా ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజల్లో ఎన్నికల సంఘంపై నమ్మకం నిలిచేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఎన్నికల సంఘంపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించాలని, తప్పిదాలు రుజువైతే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ ద్వారా కేంద్ర ఎన్నికల సంఘం చైర్మన్ శ్రీ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని రాయిరాజా డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఉన్న లోపాలను గుర్తించి సరిదిద్దాలని ఆయన కోరారు.



## తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా ఏపూరి తరుణ్ జన్మదిన వేడుకలు..

**ఖమ్మం రూరల్, సెప్టెంబరు 28:(జనంసాక్షి)**
సోషల్ మీడియా వేదికగా పీఎస్ఆర్ కోసం నిరంతరం పనిచేస్తున్న యువకుడు ఏపూరి తరుణ్ జన్మదిన వేడుకలను సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన ఈ వేడుకల్లో తరుణ్‌తో దయాకర్‌రెడ్డి కేక్ కట్ చేయించారు. అనంతరం శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.పార్టీ కార్యక్రమాలు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సేవా కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తరుణ్ చేస్తున్న కృషిని దయాకర్‌రెడ్డి అభినందించారు. ఎదులాపురం మున్సిపాలిటీ 31వ వార్డుకు చెందిన తరుణ్ జన్మదిన వేడుకలు మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ రూరల్ మండలం అధ్యక్షులు తోట వీరభద్రం,ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్,వెంపటి రవి, గునిగంటి సురేష్, బోయిన సాయి, గునిగంటి రమేష్, కొట్టం రంజిత్ రెడ్డి, మేళ్లచెర్వు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**బూర్గంపహాడ్ - సారపాక రహదారికి మరమ్మతులు చేపట్టాలి**

**బూర్గంపహాడ్ సెప్టెంబరు 28 (జనంసాక్షి)**



అర్హులైన పేదలందరికీ రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణిలో సీపీఎం బృందం వినతిపత్రం అందజేసింది. గోదావరి వరదలు, వర్షాల కారణంగా బూర్గంపహాడ్- సారపాక రహదారి పూర్తిగా దెబ్బతిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి పెండింగ్ బిల్లులు విడుదల చేయడంతో పాటు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బి.రాము, కె.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సత్ప్రవర్తనే విజయానికి తొలి మెట్టు

**- భవిష్యత్ లక్ష్యాల సాధనపై అవగాహన**

**- సర్టిఫైడ్ ట్రైనర్ తుళ్ళిబెళ్ళు సునీత**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలుగుతూ, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ సర్టిఫైడ్ ట్రైనర్ తుల్లుబెర్లు సునీత సూచించారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని అంజనాపురం యూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. తల్లిదండ్రులు, గురువులను గౌరవిస్తూ వారి సూచనలను పాటించాలని అన్నారు. విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధన ఎంతో అవసరమన్నారు. అలాగే శారీరక ధృఢత్వం కోసం పాటించాల్సిన జాగ్రత్తలు, మెడిటేషన్ ప్రాధాన్యత, మంచి అలవాట్లను అలవరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచివైపు పయనించినప్పుడే జీవితంలో ఉన్నత విజయాలను సాధించగలరని తెలిపారు.

## పొదెం వీరయ్యపై ప్రచారం అవాస్తవం

**- కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఖాన్ ఖండన**

**బూర్గంపహాడ్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**



పొదెం వీరయ్య బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్ ఖండించారు. నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న వీరయ్యపై రాజకీయ ప్రయోజనాలతో నిరాధార ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో భద్రాచలం ఎమ్మెల్యేగా, డీసీసీ అధ్యక్షుడిగా పార్టీకి అండగా నిలిచిన ఆయన ప్రస్తుతం అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారని తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రచారాన్ని నమ్మవద్దని కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలకు మహమ్మద్ ఖాన్ సూచించారు.



## ఉద్యమకారుల హక్కుల పోరాటంలో 9 ఏళ్లు..

**ఘనంగా టియుఎఫ్ ఆవిర్భావ వేడుకలు!**

**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలను సైతం లెక్కచేయక పోరాడిన యోధులను ఒకే వేదికపైకి తెచ్చి, వారి హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న "తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (ౡఊఈ)" 9వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా సోమవారం మున్సిపల్ ఆఫీస్ రోడ్డులో ఉద్యమకారుల సమక్షంలో 9వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా నిర్వహించారు.సమావేశంలో జిల్లా కన్వీనర్ మంజూరు మాట్లాడుతూ.. 2017 సెప్టెంబర్ 27న రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆశయాలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న టియుఎఫ్, నేడు 10 వేల మంది ఉద్యమకారుల బలాత్కార గొంతుకగా మారిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు వెనుక టియుఎఫ్ చేసిన పోరాటాలు, నిరసనల పాత్ర వీడదీయరానిదని కొనియాడారు. "ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయం.. ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం" అని ఆయన పునరుద్ఘాటించారు.అనంతరం ఉద్యమకారులంతా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్‌తో పాటు శ్రీపాద సత్యనారాయణ, బరగడి దేవదానం, బుడగం నాగేశ్వరరావు, చెరుకు అశోక్, సయ్యద్ సమీ, బొల్లం భాస్కర్ తదితర ఉద్యమ నాయకులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**○ సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ**

**భద్రాచలం సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యక్తిగత సమస్యలు, నిరుద్యోగుల సమస్యలకు సంబంధించి ప్రజలు అర్జీలు సమర్పించారు. దరఖాస్తులను పరిశీలించిన సబ్ కలెక్టర్ వాటిని ఆన్ లైన్ లో నమోదు చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపించారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేపట్టి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, ఎలాంటి అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్ పీవో సుధీర్, డీఏవో భగవాన్ రెడ్డితో పాటు భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## బిల్లులు రాక బతుకు భారం: ప్రజావాణిలో పెయింటర్ రాంబాబు వేడుకోలు

**పినపాక, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, తోగూడెం పంచాయతీ పరిధిలో రాత్రింబవళ్లు కష్టపడి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు రాక, చెల్లించాల్సిన బాధ్యత కలిగిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజావాణి కార్యక్రమంలో ఒక పేద పెయింటర్ కన్నీటిపర్యంతమయ్యాడు. తన కుటుంబం పడుతున్న ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ పినపాక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో అధికారులను ఆశ్రయించాడు.తోగ్గూడెం గ్రామ పంచాయతీలో పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించి రాంబాబు అనే పెయింటర్ పెయింటింగ్ పనులు పూర్తి చేశాడు. పనులు పూర్తయి చాలా కాలం గడుస్తున్నా అతనికి రావాల్సిన బిల్లుల చెల్లింపులు మాత్రం జరగలేదు. రావాల్సిన డబ్బుల కోసం పంచాయతీ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఫలితం లేకుండా పోయిందని బాధితుడు




వాపోయాడు.బిల్లులు రాకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోయాయని, ఇంట్లో కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని దయనీయ స్థితిలో ఉన్నానని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశాడు. కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రజావాణిలో అధికారుల ముందు దరఖాస్తు సమర్పించి ప్రాధేయపడ్డాడు. సర్పంచ్, స్థానిక నాయకుల చుట్టూ తిరిగినా న్యాయం జరగకపోవడంతోనే చివరికి అధికారులనే నమ్ముకుని ప్రజావాణికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తోగ్గూడెం పంచాయతీలో తాను చేసిన పెయింటింగ్ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను త్వరితగతిన విడుదల చేయించి, తన కుటుంబాన్ని ఆదుకోవాలని రాంబాబు వేడుకున్నాడు. ఈ విషయమై ప్రజావాణిలో వినతిపత్రం స్వీకరించిన అధికారులు, సంబంధిత పంచాయతీ అధికారులతో మాట్లాడి బాధితునికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## వినాయక కమిటీలకు అభినందనలు : సీఐ వెంకటేశ్వరరావు

**పినపాక, సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**



పినపాక మండలంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతియుతంగా ముగియడంపై సీఐ వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వినాయక మండప కమిటీ సభ్యులు పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను క్రమశిక్షణతో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖకు సహకరించిన అన్ని వినాయక మండప కమిటీలు, నిర్వాహకులు, యువకులు, స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్సవాలు విజయవంతమైన నిర్వహణకు పోలీసు సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్లే కార్యక్రమాలు ప్రశాంతంగా పూర్తయ్యాయని సీఐ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఇదే విధంగా పోలీసు శాఖకు సహకరించి శాంతి, సామరస్య వాతావరణం కొనసాగించాలని ఆకాంక్షించారు.

# కేంద్ర ఎన్నికల సంఘం భ్రష్టు పట్టింది - కమిషనర్ రాజీనామా చేయాలి

**డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల - డిమాండ్**

**ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా**

**డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో పాటు పాల్గొన్న కొత్వాల**

**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేసిన దేవి ప్రసన్న, రాందాస్ నాయక్, కొత్వాల**



**కొత్తగూడెం క్రైమ్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** కేంద్ర ఎన్నికల సంఘం భ్రష్టు పట్టిందని, కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు× అన్నారు. ఎఐసిసి, టి.పిసిసి, భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న పిలుపు మేరకు ఆమె ఆధ్వర్యంలో వేలాది మంది కాంగ్రెస్ శ్రేణులు కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్ లో ధర్నా చేసి, ప్రదర్శనగా వెళ్ళి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ లతో నాయకులతో పాటు కొత్వాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం, బి.జె.పి పార్టీ స్వంత సొత్తుగా మారింది, తొత్తుగా వ్యవహరిస్తున్నదనీ, సర్ ప్రోగ్రాం పేరుతో లక్షలాది మంది ఓట్లను తొలగించే కుటిల యత్నాలు చేస్తున్నదని అన్నారు.ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం తొత్తుగా వ్యవహరిస్తున్నదని, లక్షలాది మంది బి.జె.పి యేతర పార్టీల ఓట్లను తొలగిస్తున్నదని, జ్ఞానేశ్వర్ కుమార్‌ను వెంటనే తొలగించి, అరెస్టు చేయాలని కొత్వాల డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు కాంగ్రెస్‌శ్రేణులు విశ్రమించరాదు .ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేసేవరకు కాంగ్రెస్ కార్యకర్తలు విశ్రమించవద్దని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి ప్రచారం చేయాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలుపాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనంతోనే అధిక దిగుబడులు

## వరి విత్తనోత్పత్తి సాంకేతికతలపై రైతులకు శిక్షణ





**బూర్గంపహాడ్ సెప్టెంబరు 28 (జనంసాక్షి)** నాణ్యమైన విత్తనంతోనే అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పీజేటీఏయూ? నాబార్డు? ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రాజెక్టులో భాగంగా సోమవారం బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద రైతులకు 'వరి విత్తనోత్పత్తి సాంకేతికతలు' అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కల పెంపకం శాస్త్రవేత్త, వరంగల్ ప్రాంతీయ విత్తనోత్పత్తి అధికారి డా. వై. ప్రశాంత్ మాట్లాడుతూ వరి విత్తనాల్లోని వివిధ రకాలు, విత్తనోత్పత్తిలో పాటించాల్సిన వేర్పాటు దూరం, కల్తీ మొక్కల తొలగింపు, విత్తనోత్పత్తి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు టాటా రావు మాట్లాడుతూ మంచి దిగుబడులకు నాణ్యమైన విత్తనం ప్రాథమిక అవసరమన్నారు. రైతులు విత్తనాలను ఎంపిక చేసుకునే సమయంలో నాణ్యతకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డా. టి. భరత్ మాట్లాడుతూ పీజేటీఏయూ?నాబార్డు?ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రాజెక్టు కింద చేపడుతున్న వివిధ విత్తనోత్పత్తి కార్యక్రమాలను వివరించారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా నాణ్యమైన విత్తనాలను ఉత్పత్తి చేసి ఇతర రైతులకు అందుబాటులోకి తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి, డైరెక్టర్లు, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

# నవభారత్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో బహిరంగ అక్రమాలు ?

**○అధికార పక్షం మారిన ప్రతిసారీ పేదల జీవితాలతో చెలగాటమా?**

**○380 పేద కుటుంబాల హక్కులను కాలరాస్తే ఊరుకునేది లేదు..**

**○కాంపెల్లి కనకేష్ పటేల్**

**○పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు**




**కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** పాల్వంచ పట్టణంలోని నవభారత్ ఏరియాలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు వ్యవహారంలో స్థానిక రెవెన్యూ, మున్సిపల్ అధికారుల వైఖరి మరియు ప్రజాప్రతినిధుల తీరు తీవ్ర నిర్లక్ష్యంగా, చట్టవిరుద్ధంగా మారింది. గతంలో అధికారికంగా డ్రా తీసి, స్లిప్పులు ఇచ్చి, తహసీల్దార్ నోటీస్ బోర్డులో ప్రదర్శించిన 380 మంది పేద లబ్ధిదారుల నోటి కాడ గూడును లాక్కొనే కుట్ర జరుగుతోందని ఈ వైఖరి ఇక్కడతో ఆపకపోతే తీవ్ర స్థాయిలో ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.

**అధికారికంగా ఇచ్చిన స్లిప్పులకు విలువ లేదా?**

2023వ సంవత్సరంలో పాల్వంచ పాత 24 వార్డుల నుండి 1,976 మంది అర్హులను పరిశీలించిన తర్వాత, అప్పటి శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో పాత ఆర్డీవో కార్యాలయంలో బహిరంగంగా డ్రా తీసి 380 మందికి స్లిప్పులు ఇచ్చారు. తహసీల్దార్ ఆఫీస్ నోటీస్ బోర్డులో అధికారికంగా పేర్లు పెట్టారు. మరి ఈరోజు వరకు ఆ కేటాయింపులను రద్దు చేస్తున్నట్లు ఒక్క అధికారిక నోటీసు కూడా ఇవ్వకుండా, ఆ 380 మందిని ఏ ప్రాతిపదికన పక్కన పెట్టారు? అధికారులు సమాధానం చెప్పాలి!

**పాత వారిని మాయం చేసి, కొత్తగా డ్రా తీయడం వెనుక రహస్యం ఏమిటి?**

గత మూడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న ఇళ్లకు ఒక తట్టడు మట్టి పోయలేదు, ఒక్క ఇటుక పెట్టలేదు. కానీ తీరా ఇప్పుడు ప్రస్తుత శాసనసభ్యులు, రెవెన్యూ అధికారులు ఈ నెల 24వ తేదీన పెద్దమ్మ గుడి వద్ద క్రొత్తగా 360 మందికి డ్రా తీయడం వెనుక ఉన్న రాజకీయం ఏమిటి? గతంలో ఎంపికైన పేదలు ఈ మూడేళ్లలో కోటీశ్వరులు అయిపోయారా? లేక వారి అర్హత ఏ రకంగా పోయింది?.

రాజకీయ నాయకులు మారితే పేదల హక్కులు మారతాయా?

ప్రభుత్వాలు, శాసనసభ్యులు మారిన ప్రతిసారీ పాత లబ్ధిదారుల లిస్టులను చెత్తబుట్టలో వేసి, కొత్తగా డ్రాలు తీసుకుంటూ పోతే పేద ప్రజలు పిచ్చివాళ్లా? గతంలో ఎంపిక చేసిన వారిలో ఎవరైనా అనర్హులు ఉంటే, విచారణ జరిపి వారిని మాత్రమే తొలగించాలి తప్ప, మొత్తం 380 కుటుంబాల హక్కులను కాలరాయడం ఎంతవరకు న్యాయం?

**లబ్ధిదారుల సంఖ్యపై అధికారుల సమాధానం ఏది?**

నవభారత్ ఏరియాలో ఉన్న మొత్తం ఇళ్ల సంఖ్య ఎంత? గతంలో తీసిన 380 మందికి మరియు ఇప్పుడు తీసిన 360 మందికి సరిపోను ఇళ్లు అక్కడ ఉన్నాయా? ఉన్నవి తక్కువ ఇళ్లయితే, మిగతా వారికి ఎక్కడ ఇస్తారు? అధికారులు స్పష్టమైన లెక్కలు బయటపెట్టాలి.

2023లో అధికారికంగా డ్రా ద్వారా ఎంపికై, స్లిప్పులు పొందిన 380 మంది బాధితులకు తక్షణమే ఇళ్లను కేటాయించాలి.

ఇటీవల చట్టవిరుద్ధంగా చేపట్టిన 360 మంది కొత్త డ్రా ప్రక్రియను వెంటనే రద్దు చేయాలి.

**పాత జాబితా ఆధారంగానే నిజమైన అర్హులకు ఇళ్లు అందేలా పారదర్శకంగా వెరిఫికేషన్ చేపట్టాలి**

ఈ అక్రమాలపై స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి గతంలో ఎంపికైన 380 మందికి స్పష్టమైన హామీ ఇవ్వకపోతే, బాధితులందరినీ ఏకం చేసి మాన్యులైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసి న్యాయపోరాటం చేస్తాం. అంతేకాకుండా అధికారుల, ప్రజాప్రతినిధుల తీరును నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము.ఈ విలేకరుల సమావేశంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, మారుమూళ్ల కిరణ్, పూజల ప్రసాద్, కాంపెల్లి నవీన్, కదలి సత్యనారాయణ, గుగులోతు శ్యామ్ కుమార్, కాంపెల్లి భార్గవ్ నితీష్, కదలి రామకృష్ణ, గజేంద్రుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై అవగాహన కార్యక్రమం

**పినపాక, సెప్టెంబర్ 28(జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల జివిఆర్ ఫంక్షన్ హాల్లో? పినపాక, మణుగూరు, అశ్వాపురం, కరకగూడెం మండలాల ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంఈఓలు, వివిధ శాఖల అధికారులకు వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళిక పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత ప్రభావం ఒక మోస్తరుగా పెరిగే అవకాశం ఉందని, భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ప్రతి నీటి బిందువును ఒడిసి పట్టుకునే క్రమంలో ఇంటింటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ప్రభుత్వ పథకాలు అమలు కావడానికి అధికారుల పర్యవేక్షణ ఎంత అవసరమో ప్రజల సహకారం అంతే అవసరమని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ నూతన పద్ధతుల్లో నిర్మించుకుంటే భూగర్భ జలాల పెంపుకు దోహదం చేసే విధంగా నిర్మించడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదని, ప్రతి 100 మీటర్లకు ఒక నూతన పద్ధతిలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేయవచ్చని సూచించారు. వన సంరక్షణ ఎంతో విలువైనదని జనాభా సంఖ్య విపరీతంగా పెరుగుతున్న మూలాన కలుషిత వాతావరణం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని వీటిని అరికట్టాలంటే వృక్షాలను పెంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రతి పంచాయతీలో స్థానిక సెక్రటరీ సహాయంతో ప్రజల అవసరాలు, ఓటర్ల వివరాలు, గ్రామంలోని సమస్యలను గుర్తించటం వాటన్నిటిని పరిష్కరించే దిశగా అధికారుల సహకారంతో ప్రజాప్రతినిధులు కృషి చేయాలని తద్వారా ఎన్నుకున్న ప్రజలకు, ఇచ్చిన వాగ్దానాలకు న్యాయం చేసేవారు చేసిన వారు అవుతారని అన్నారు.గ్రామాల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికతో, ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో పనిచేయాలని అధికారులు సూచించారు.

## మెడికల్ సీటు సాధించిన మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థినికి ఘన సన్మానం

**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 28(జనంసాక్షి )**



తెలంగాణ మోడల్ స్కూల్ లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యనభ్యసించి, ఇటీవల విడుదలైన నీట్ –2026 ఫలితాల్లో 434 మార్కులు సాధించి సిద్దిపేటలోని ఆర్ వి యం మెడికల్ కాలేజీలో ఎం బి బి ఎస్ సీటు సాధించిన పూర్వ విద్యార్థిని నక్క హర్షితను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హర్షితకు పూలమాల,శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం హర్షిత మాట్లాడుతూ.. పాఠశాల ఉపాధ్యాయుల ప్రేరణ,ప్రోత్సాహంతోనే తాను ఈ విజయాన్ని సాధించానని తెలిపారు.పాఠశాలలో అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె సూచించారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఆశీర్వాదం మాట్లాడుతూ.. నక్క హర్షితను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదల,అంకితభావంతో చదివి ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆమె సాధించిన విజయం పాఠశాలకు, ఉపాధ్యాయులకు,విద్యార్థులకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని హర్షితను అభినందించారు.

## దళిత యువకులపై దాడి.. నిందితులను అరెస్టు చేయాలి

### హన్మాపురంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలి

### కలెక్టర్, ఎస్పీ గ్రామాన్ని సందర్శించాలి

భువనగిరి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):



భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో దళిత యువకులపై కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని దళిత, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాధితులకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలని, దళితుల రక్షణ కోసం గ్రామంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని కోరారు.దాడిని నిరసిస్తూ సోమవారం భువనగిరిలోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్, డీబీఎస్‌యూ, దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హన్మాపురంలో ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డీవో, తహసీల్దార్ గ్రామాన్ని సందర్శించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు గ్రామాన్ని సందర్శించి బాధితులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.దళితులపై వివక్ష, దాడులను అరికట్టేందుకు రక్షణ చట్టాలను సమర్థంగా అమలు చేయాలని కోరారు. నిందితులను తక్షణమే అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బట్టు రామచంద్రయ్య, సురుపంగ శివలింగం, కొండమడుగు నర్సింహ, బండారు రవివర్ధన్, బర్రె సుదర్శన్, పల్లెర్ల వెంకటేష్, కాశిపాక మహేష్, దేవేందర్, బోట్ల శ్రీనివాస్, బుర్రు అనిల్, దాసు, దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

సూర్యాపేట (జనంసాక్షి):



ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జనసేన పార్టీ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని, పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ గడల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంలోని ఎంజెడ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జనసేన పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జనసేన పార్టీని బలోపేతం చేయడంతో పాటు అన్ని వర్గాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలు, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు అందకపోవడం, పీఆర్సీ బకాయిలు చెల్లించకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు.రాజకీయ పార్టీలు ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. తనను శాసనమండలికి పంపితే పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలను మండలిలో ప్రశ్నిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిరియాల రామకృష్ణ, సాయి శిరీష, ఎడమ రాజేష్, సరికొప్పుల విజయలక్ష్మి, నాగేశ్వరరావు, రామగిరి శివసాయి, అరవింద్ కుమార్, పసుపులేటి రామారావు, సాయినాయుడు, ఏవీ రావు, అజయ్,వివిధ నియోజకవర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఓట్ల చోరీ ఆరోపణలపై జ్ఞానేష్ కుమార్‌ను అరెస్టు చేయాలి - కాంగ్రెస్ డిమాండ్

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):**

ఓట్ల చోరీ ఆరోపణలపై జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే అరెస్టు చేసి సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏఐసీసీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండీ అజీజ్ పాషా, బీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కే మన్సూర్ అలీ పాల్గొని జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అనుకూల ఏకపక్ష వైఖరిని నిరసిస్తున్నామని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని, ఓటర్ల హక్కులకు భంగం కలిగించే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో ఎంఏ అబ్దుల్ మజీద్, ఎస్‌కే బిక్కన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):**

ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలపై సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే అరెస్టు చేసి, సమగ్ర విచారణ జరిపించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల చోరీకి సంబంధించిన ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హాలియాలో ఘనంగా మహాకవి గుర్రం

### జాషువా 131వ, షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు

### పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో నివాళులు

### పిఆర్టియు సభ్యులు మందా సైదులు రావు గౌతమ్

హాలియా జనంసాక్షి



మహాకవి గుర్రం జాషువా 131వ జయంతి మరియు దేశభక్తుడు షహీద్ భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా సోమవారం హాలియా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఖమ్మీజ యా (పి ఆర్ టి యు టి ఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు నిర్వహించారు.:కార్యక్రమంలో మహాకవి గుర్రం జాషువా, షహీద్ భగత్ సింగ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.సామాజిక చైతన్యం కోసం తన కలాన్ని ఆయుధంగా మలిచి, మూఢనమ్మకాలు, సాంఘిక దురాచారాల నిర్మూలనకు కృషిచేసిన ప్రజాకవి గుర్రం జాషువా జీవితం స్ఫూర్తిదాయకమని ఖమ్మీజ యా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ అన్నారు.భారత స్వాతంత్ర్య సాధన కోసం ఉరికొయ్యను ముద్దాడి ప్రాణత్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు షహీద్ భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.



## యువతకు భగత్‌సింగ్ ఆశయాలే ఆదర్శం

### సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి

**ఆత్మకూర్(ఎం) (జనంసాక్షి):**

అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూర్ మండలంలోని సిపిఐ మండల కార్యాలయంలో నిర్వహించిన మండల కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో భగత్ సింగ్ కీలక పాత్ర పోషించారని, కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడని కొనియాడారు.భగత్ సింగ్ విప్లవకారుడిగానే కాకుండా సామాజికవేత్తగా, ఉద్యమకారుడిగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు. ఆయన ఆశయాలను యువతరం ఆదర్శంగా తీసుకొని సమాజంలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలు, భారత రాజ్యాంగ పరిరక్షణకు యువత కృషి చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి నయీమ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, మండల కౌన్సిల్ సభ్యులు మజ్జిగ నరసయ్య, అంబోజి రాములు, కొమ్ము కిష్టయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్లంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ గ్రేయిన్ స్టోరేజ్ భవన నిర్మాణం కు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్

**నూతనకల్ సెప్టెంబర్ 28( జనంసాక్షి)**

నూతనకల్ మండల కేంద్రంలో ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ భవన నిర్మాణం కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు, రైతులకు అండగా ఉండే ప్రభుత్వమని గతంలో 5000 మెట్రిక్ టన్నుల నిల్వ గోదామును నిర్మించుకున్నాము ఇప్పుడు 30 లక్షలతో ఈ ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ కు శంకుస్థాపన చేసుకొని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.70 ఏళ్ల నుండి భూమి పట్టాలు లేక 15 గ్రామాల రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్న వారిని చూసి నేను ఎమ్మెల్యే అయిన తర్వాత అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రిని ఒప్పించి సుమారు 2500 ఎకరాలకు రైతులకు భూమి పట్టాలు ఇప్పించడం జరిగింది.రెండు మండలాల రైతుల కళ్ళలో ఆనందాలు చూస్తున్నాము అని వారన్నారు.అనంతరం గుండ్ల సింగారం గ్రామ మహిళా సమాఖ్య భవనం 10 లక్షల రూపాయలతో నిర్మించడానికి శంకుస్థాపన చేశారు.సర్పంచులు స్థానిక నాయకులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చెయ్యాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్ట మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, మద్దిరాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పచ్చిపాల వెంకన్న యాదవ్, తహసిల్దార్ పి శ్రీనివాసరావు,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, ఎడవల్లి సర్పంచి జటంగి సరితా కృష్ణ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు,జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన గుర్రంపోడు మండల విద్యార్థులు

## కస్తూరిబా పాఠశాల సమావేశంలో విజేతలకు బహుమతుల ప్రదానం

గుర్రంపోడు, సెప్టెంబర్ 28 (జనంసాక్షి): నల్గొండలో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ – వారియర్ కప్ పోటీలలో గుర్రంపోడు మండల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. జేకేఏఐ షోటోకాన్ కరాటే సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం (సెప్టెంబర్ 27) ఈ పోటీలు జరిగాయి. గుర్రంపోడు మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కరాటేలోని పలు విభాగాల్లో రాణించి మండల కీర్తిని చాటారు. ఈ నేపథ్యంలో గురువారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతిభ చాటిన విద్యార్థులకు వారు సాధించిన మెడల్స్ (పతకాలు), ప్రశంసా పత్రాలను ఘనంగా అందజేశారు. పోటీలలో భాగంగా 'కాటా' (కరాటే భంగిమల ప్రదర్శన) విభాగంలో రేపాక లింటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థిని మండల ఇందుమతి 'కుమితే' (ద్వంద్వ పోరాటం) విభాగంలో మూడవ స్థానం సాధించగా, కాటా విభాగంలో పోలేని షణ్ముఖ ప్రియా, ఆవుల అక్షిత ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారు. ఎల్లో బెల్ట్ కాటా విభాగంలో కొరిమి హర్షిత మూడవ స్థానంలో నిలిచింది. కస్తూరిబా పాఠశాల విద్యార్థినులు సైతం పతకాలతో మెరిశారు. ఎల్లో బెల్ట్ కాటా విభాగంలో టి. అఖిల, బి. పావని ద్వితీయ స్థానాలు సాధించగా.. టి. హారిక, ఓ. మమత మూడవ స్థానాన్ని, టి. రక్షిత నాల్గవ స్థానాన్ని దక్కించుకున్నారు. వైట్ బెల్ట్ కాటా విభాగంలో ఎస్కే ఇమ్రాన్, ఎస్కే ఇబ్రహీం నాల్గవ స్థానాలు సాధించి పతకాలు అందుకున్నారు. మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ ఈ సందర్భంగా విజేతలను అభినందించి, మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో ప్రతి ఆడబిడ్డకు కరాటే ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకోవడానికి, భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయడానికి కరాటే తోడ్పడుతుందన్నారు. కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు గుర్రంపోడు మండల విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన



విద్యార్థులను మండల విద్యాధికారి నోముల యాదగిరి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి దుద్దు విజయశ్రీ, సర్పంచ్ జాల యాదయ్య, ఎస్కే సయ్యద్, పీపీఎల్ రేపాక నాగయ్య మరియు గుర్రంపోడు మండల పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దిన కరాటే శిక్షకులు రేపాక శివ, రేపాక అనురాధలను, అలాగే ప్రతిభ చాటిన విద్యార్థులను జేకేఏఐ జిల్లా ఉపాధ్యక్షులు నాగార్జున ప్రత్యేకంగా అభినందించి, భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ మహాధర్నా



కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మహాధర్నా నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమగ్ర వివరణ ఇవ్వాలని, పారదర్శకతను పాటించాలని, తమ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వినతిపత్రాన్ని అందజేశారు.



## పర్యాటక దినోత్సవ పోటీలలో డిస్ట్రిక్ట్ సెకండ్ బహుమతి సాధించిన క్రిష్ణవేణి విద్యార్థులు

రామన్నపేట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి): ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ డిస్ట్రిక్ సెకండ్ ప్రైజ్ సాధించినట్లు పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఎస్. శరణ్ తేజ్, ఎల్. విశ్వ సాయి, ఎస్ శ్రీకారుణ్య, తస్లీం ఖానం, ఈ. శ్రీవిద్య తదితరులు జిల్లా పర్యావరణ మరియు టూరిజం శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ మురళి ని కరెస్పాండెంట్ తో పాటు ప్రిన్సిపాల్ బి.సురేష్, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి అభినందించారు.




## నవయుగ కవి చక్రవర్తి కోకిల బిరుదు పొందిన ఎర్ర హరీష్ అగ్నిహోత్ర

తుంగతుర్తి సెప్టెంబర్ 28 (జనం సాక్షి) తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎర్ర హరీష్ అగ్నిహోత్ర నవయుగ కవి చక్రవర్తి కోకిల బిరుదు పొందారు, ఈయన గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని హోప్ స్వచ్ఛంద సేవా సమితి, సింధు ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జాషువా సొంత స్థలం వినుకొండలో సోమవారం జరిగిన కవిత పోటీల్లో పాల్గొని అద్భుతమైన కవితను రాసినందుకు ఈ బిరుదు లభించినట్టు తెలిపారు, ఈ మేరకు పలువురు ఆయనను అభినందిస్తూ ఘనంగా సన్మానం చేశారు ఈయన ప్రస్తుతం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు, ఈ మేరకు గ్రామస్తులు స్నేహితులు అభినందించారు.

## నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏడీఏ జగదీష్ రెడ్డి

మాడ్గులపల్లి, సెప్టెంబరు 28 (జనంసాక్షి): రైతులకు నకిలీ, నాసిరకం ఎరువులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు (ఏడీఏ) జగదీష్ రెడ్డి




హెచ్చరించారు సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలు, గోదాములను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఏడీఏ జగదీష్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నకిలీ, ప్రమాణాలు లేని ఎరువులను నిల్వ చేసినా లేదా విక్రయించినా సహించేది లేదని స్పష్టం చేశారు రైతులకు నాణ్యమైన ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు అందించాలని డీలర్లను ఆదేశించారు తనిఖీల్లో భాగంగా దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు ఇన్వాయిసులు, విక్రయ రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. గోదాముల్లో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను రికార్డులతో సరిపోల్చి ధృవీకరించారు డీలర్లు కేవలం అనుమతి పొందిన కంపెనీలు, అధీకృత సరఫరాదారుల నుంచి మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని సూచించారు ఈ ఆకస్మిక తనిఖీల్లో మాడ్గులపల్లి మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) శివరాం కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "నవ్వుల రారాజు వేణుమాధవ్"

కోదాడ, సెప్టెంబర్ 28 ( జనం సాక్షి): తన హావ భావాలతో, నటనతో అందరి మోములపై నవ్వులు పూయించిన



వేణుమాధవ్ నవ్వులకే రారాజు అని "తెర" సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం కళామండలి ఆధ్వర్యంలో కోదాడలో వేణుమాధవ్ జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేణుమాధవ్ చిత్రపటానికి తెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు పార సీతయ్యలు పూలమాల సమర్పించి నివాళులర్పించారు. తదనంతరం వేముల వెంకటేశ్వర్లు, పార సీతయ్యలు మాట్లాడుతూ చిన్ననాటి నుండే తన చేష్టలతో, హావభావాలతో, అనుకరణతో, మాట్లాడే బొమ్మతో వివిధ రకాల విన్యాసాలు చేస్తూ అందరిని నవ్వించిన వేణుమాధవ్ సినీ రంగ ప్రవేశం చేసి 400కు పైగా సినిమాలలో తనదైన శైలిలో రాణించారని అన్నారు. తన నవ్వుల పరిమళాన్ని తెలుగు ప్రేక్షకులకు వెదజల్లుతూ అనేక సంఘాల నుండి ప్రభుత్వం నుండి ప్రత్యేక అవార్డులను సొంతం చేసుకోవడమే తన నటనకు నిదర్శనమని వారన్నారు. నటుడిగా, మిమిక్రీ కళాకారునిగా, హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, నిర్మాతగా, అన్నిట్లో తనదైన ముద్ర వేసి విజయం సాధించారని, సంగీత వాయిద్యాలను వివిధ కోణాలలో పలికించడం లో తనది అందెవేసిన చేయని, కోదాడలోని కె. ఆర్. ఆర్. కళాశాలలో చదువుతున్నప్పుడు విద్యార్థి సంఘాలలో చురుకైన పాత్ర పోషించి అందరివాడు అనిపించుకున్నాడు వేణుమాధవ్. గొప్ప మానవీయ కోణం ఉన్న వేణుమాధవ్ వరద బాధితుల సహాయనిధి సేకరణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో, వన మహోత్సవం లాంటి కార్యక్రమాలు చేపట్టి సేవ చేశారని వారు ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెర సాంస్కృతిక కళామండలి సాంస్కృతిక కార్యదర్శి షేక్ మీరా, పోలిశెట్టి బ్రహ్మం, బూర సైదారావు, షేక్ పీర్ సాహెబ్, గుండెల సూర్యనారాయణ, చింతలపాటి శేఖర్, రామిశెట్టి హరి

## అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన బీజేపీ నాయకులు

ఆత్మకూర్ (ఎం) జనంసాక్షి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ మిలన్ సేవా కార్యక్రమంలో భాగంగా ఆత్మకూర్, కొరటికల్, పల్లెపహాడ్ గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చామకూరి చిత్రలేఖ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు. చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం సక్రమంగా అందేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లను సన్మానించి వారి సేవలను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుర్రం చైతన్య, వార్డు మెంబర్ పైల ప్రసన్న, మండల ప్రధాన కార్యదర్శి మజ్జిగ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, ఫారం పాండ్లు ఏర్పాటు చేసుకోవాలి : సర్పంచ్ వంగాల శ్రీనివాస్‌రెడ్డి

పి.ఏ.పల్లి, సెప్టెంబర్ 28 (జనంసాక్షి): కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న



వి.బి.జి.రామ్ పథకం కింద చేపడుతున్న ఉపాధి హామీ పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వంగాల శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా సంరక్షించడంతో పాటు భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఇంకుడు గుంతలు,ఫారం పాండ్లు,వరద కట్టలు, చెక్‌డ్యామ్‌లు,మ్యాజిక్ సోక్‌పిట్లు, బోర్‌వెల్ రీచార్జ్ వంటి పనులను చేపట్టుకోవచ్చన్నారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగిన చిన్న,సన్నకారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని నీటి సంరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీఓ,ఈసీ రాజు, ఉపసర్పంచ్ కట్టెబోయిన వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి అక్షిత,ఫీల్డ్ అసిస్టెంట్ నాగేష్,వార్డు సభ్యులు బుచ్చయ్య, నారాయణదాసు వెంకన్న,పోతేం చైతన్య శంకర్, పోతేం భాగ్యమ్మ ప్రసాద్,కామిశెట్టి అనూష, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,రవీందర్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.